ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో డ్రైవర్ మృతి 4

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

స్వచ్ఛంద రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్

➤ మిగతా 2వ పేజిలో..

సూర్యాపేట | శనివారం | 15-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 111 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

- నేటితో ముగియనున్న గడువు
- కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,జూన్ 14( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24



గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎ÷-లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల పక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్

➤ మిగతా 2వ పేజిలో..



# ఉక్రెయిన్ వివాదంపై శాంతియుత పరిష్కారం

**అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,జూన్14 ( నిజం చెపుతాం న్యూస్ )

ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కార మార్గానికి భారత్ తన శక్తి మేరకు అన్ని విధాలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. శాంతికి 'సంభాషణ , దౌత్యం' మాత్రమే మార్గమని శుక్రవారం ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ కి ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారు. ఇటలీలోని అపులియా ప్రాంతంలో జి-7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ, జెలెన్స్కీని కలిశారు. భారతదేశం మానవ-కేంద్రీకృత విధానాన్ని విశ్వసిస్తుందని కూడా ప్రధాన మంత్రి జెలెన్స్కీకి చెప్పారు. ఉక్రెయిన్‌లో పరిస్థితి, స్విట్జర్లాండ్‌లో జరగనున్న శాంతి సదస్సుపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# రాష్ట్ర,దేశ ప్రయోజనాలే ముఖ్యం

- అంశాల వారీగా మద్దతు ఇస్తాం



- లోక్‌సభలో నేతగామిథున్ రెడ్డి నియామకం
- పార్లమెంటరీ పార్టీ నేతగా వైవి సుబ్బారెడ్డి
- పార్టీ ఎంపిలకు జగన్ దిశానిర్దేశం

అమరావతి,జూన్14( ( నిజం చెపుతాం న్యూస్ )

ప్రజాహితమే ధ్యేయంగా పార్లమెంట్‌లో నిర్ణయాలు తీసుకునేలా పోరాడాలని వైసీపీ ఎంపీలకు జగన్ సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అంశాలవారీగానే మద్దతు ఉంటుందన్నారు. ఎవరికైనాగాని, అంశాలవారీగానే మద్దతు ఉంటుందన్నారు.తాడేపల్లి పార్టీ కార్యాలయంలో జగన్ ఎంపీలతో సమావేశం అయ్యారు. పార్లమెంటులో మనకు 11 మంది రాజ్యసభ సభ్యులు,

➤ మిగతా 2వ పేజిలో..

## హరీష్ రావును జైలుకు పంపేవరకు విశ్రమించను

➤ మిగతా 2వ పేజిలో..



# ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం

- విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చేస్తాం
- బడిబాట కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి

➤ మిగతా 2వ పేజిలో..

నల్గొండ,జూన్14( నిజం చెపుతాం న్యూస్ )

రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.

## ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

**గడువును పొడిగించిన ఉడాయ్**

హైదరాబాద్,జూన్14 నిజం చెపుతాం న్యూస్

ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో ఈ తుది తేదీని మరో 3 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది.

# కలకలం రేపుతున్న మోహన్ భగవత్ వ్యాఖ్యలు

**నేడు ఆర్ఎస్ఎస్ చీఫ్‌తో యూపి సిఎం యోగి భేటీ**

న్యూఢిల్లీ,జూన్14( ( నిజం చెపుతాం న్యూస్ )

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజమైన సేవకుడు అహంకారంతో

➤ మిగతా 2వ పేజిలో..

# తీహార్ జైలులో కవితతో కెటిఆర్ ములాఖాత్

న్యూఢిల్లీ,జూన్ 14( నిజం చెపుతాం న్యూస్ )

తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితతో ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ములాఖత్ అయ్యారు. కవిత యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకురావడం కోసం ఆమె కుటుంబం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది కానీ ఆ ప్రయత్నాలన్నింటికీ దర్యాప్తు సంస్థలు బ్రేకులు వేస్తూనే ఉన్నాయి. ఎప్పుడు బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినా కూడా దర్యాప్తు సంస్థలు కొత్త విషయాలను వెలుగులోకి తీసుకు వస్తున్నారు. దీంతో బెయిల్ వాయిదా పడుతూనే ఉంది.



# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

**గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం**

➤ మిగతా 2వ పేజిలో..

## ఇక ఎగిరిపోనున్న ట్రూ కాలర్

న్యూఢిల్లీ,జూన్14(( నిజం చెపుతాం న్యూస్ )

ఎవరి నుంచి, ఎక్కడి నుంచి కాల్ వస్తోందో తెలిపే యాప్ 'ట్రూకాలర్' ఇక అంతర్ధానం కానుంది. జులై 15 తర్వాత దానవసరం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే టెలికామ్ కంపెనీలు కాల్ చేస్తున్న వ్యక్తి పేరుతో పాటు అతని నంబర్ ను చూపించే విధంగా పనిచేస్తున్నాయి. ముంబై, హర్యానాలో టెలికామ్ కంపెనీలు వాటికి సంబంధించిన ట్రయల్స్ మొదలెట్టాయి. జులై 15లోగా దేశవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని టెలికాం కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది. సిమ్ కొనుగోలు చేసేప్పుడు ఫారమ్ లో నింపే సమాచారం ఆధారంగా ఎవరు, ఎక్కడి నుంచి చేస్తున్నారన్నది తెలుస్తుంది. ట్రాయ్ ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్ ప్రొవైడర్లు తమ కస్టమర్ అప్లికేషన్ ఫారమ్(సిఎఎఫ్)లో ఇచ్చిన పేరు గుర్తింపును ఉపయోగించాల్సి ఉంటుంది. కంపెనీలు పెద్ద ఎత్తున కొనే సిమ్ లకు ఆ కంపెనీ పేరు కనపడవచ్చు.

# రాష్ట్ర,దేశ ప్రయోజనాలే ముఖ్యం

➤ మొదటి పేజీ తరువాయి

4గురు లోక్‌సభ సభ్యులు ఉన్నారని.. మొత్తంగా 15 మంది ఎంపీలు మన పార్టీకి ఉన్నారు. టీడీపీకి 16 మంది ఉన్నారు. అందువల్ల మన పార్టీకూడా చాలా బలమైనదే. మనల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేసారు. మనం ధైర్యంగా ఉండి ప్రజల తరపున పోరాటం చేయాలన్నారు. 2019-24 మధ్య ప్రభుత్వం ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు మన పరిపాలనాకాలం ముగిసిందో తెలియదు. ఈ సారికూడా అంతే. ఐదేళ్లు ఇట్టే గడిచి పోతాయని ఎంపీలకు ధైర్యం చెప్పారు. పార్టీ విధివిధానాల ప్రకారం ఎంపీలు ముందుకు సాగాలని సూచించారు. ప్రజలముందు తలెత్తుకునేలా

పార్లమెంటులో ఎంపీలు ముందుకుసాగాలని... రాజకీయంగా ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులు తాత్కాలికమన్నారు. మన పరిపాలనను, చంద్రబాబు పరిపాలనను ప్రజలు గమనిస్తూనే ఉంటారన్నారు. ఖచ్చితంగా మనం తిరిగి ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతామనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయన్నారు. ఈలోగా మనం ధైర్యాన్ని కోల్పోకూడదని సూచించారు. ఇదివరకటి లాగానే రాజ్యసభలో పార్టీ నాయకుడిగా విజయసాయిరెడ్డి కొనసాగుతారని జగన్ ప్రకటించారు. లోక్‌సభలో పార్టీ నాయకుడిగా మిథన్ రెడ్డి వ్యవహరిస్తారని.. పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా వై.వి.సుబ్బారెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తారని జగన్ స్పష్టం చేశారు. తాను



అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఎంపీలంతా కలిసి కూర్చుని చర్చించుకుని ఆ మేరకు అడుగులు ముందుకేయాలనకి సూచించారు. పార్టీపరంగా వ్యవహరించాల్సిన అంశాలను పరస్పరం చర్చించుకుని, నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఎంపీలుగా మీరు వేసే ప్రతి అడుగూ పార్టీ ప్రతిష్టను పెంచేదిగా ఉండాలన్నారు. పార్టీకోసం మీరు కష్టపడండి. పార్టీ మిమ్మల్ని గుర్తుపెట్టుకుంటుందని హామీ ఇచ్చారు. ల్యాండ్ టైట్‌లింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలోకూడా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చినప్పుడు అసెంబ్లీ సాక్షిగా టీడీపీ మద్దతు పలికింది. కాని, సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపిటీడీపీ, కూటమి పార్టీలు విషప్రచారం చేశాయని ఆరోపించారు. వైయస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 వేలమంది సర్వేయర్లను నియమించడం వల్లే సాధ్యపడే పరిస్థితులు వచ్చాయని.. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా.. మోసాలకు ఎలాంటి ఆస్కారం లేని పరిస్థితులు ఈ చట్టంవల్ల వస్తాయననారు. టీడీపీ వాళ్లు మద్దతు పలికిన చట్టాన్ని ఇప్పుడు వాళ్లే తీసేస్తామంటున్నారు. వారి చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీనిబట్టే తెలుస్తుందన్నారు. వైయస్సార్సీపీని నమ్మకుని కొన్ని లక్షలమంది కార్యకర్తలు ఈ పార్టీపై ఆధారపడి ఉన్నారు. కొన్ని వేలమంది నాయకులు పార్టీలో ఉన్నారు. ఈ ఎన్నికల్లో మనకు 40శాతం ఓట్లు వచ్చాయి. గడచిన ఎన్నికలతో పోలిస్తే 10 శాతం ఓట్లు తగ్గాయి. రానున్న రోజుల్లో ఈ 10శాతం ప్రజలే? మన పాలనకు, ఇప్పటి ప్రభుత్వం పాలనకు తేడాను గుర్తిస్తారనే నమ్మకం, విశ్వాసం ఉన్నాయి ప్రతి ఇంట్లో మన ప్రభుత్వం చేసిన మంచి ఉందన్నారు. నా వయసు చిన్నదే. నాలో సత్తువ ఇంకా తగ్గలేదన్నారు. 14 నెలలు పాదయాత్ర చేశాను. దేవుడుదయ వల్ల అన్నిరకాల పోరాటాలు చేసే శక్తి కూడా ఉందని ఎంపీలకు భరోసా ఇచ్చారు.

## హరీష్ రావును జైలుకు పంపేవరకు విశ్రమించను

కేసులను తప్పించుకోవడానికే బిజెపిలో చేరే యత్నం

సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్

హైదరాబాద్,జూన్14 ( నిజం చెపుతాం న్యూస్ )

మాజీ మంత్రి హరీశ్‌రావును జైలుకు పంపడం ఖాయమని సిద్దిపేట కాంగ్రెస్ నాయకుడు చక్రధర్‌గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. రంగనాయక సాగర్ భూముల విషయంలో హరీశ్‌రావు పాల్పడిన అక్రమాలను తాను బయటపెట్టడంతో గతంలో తనపై అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని చెప్పారు. హరీశ్‌రావును జైలుకు పంపించే వరకు తన ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తప్పించుకోవడానికి బీజేపీలో చేరేందుకు హరీశ్ యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న హరీశ్ తన మాటకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు.ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా హరీశ్ ఇప్పటికే బీజేపీ జాతీయ నాయకులతో మంతనాలు జరుపుతున్నాడని, త్వరలో ఆయన బీజేపీలో చేరుతాడని ఆయన తెలిపారు.

## స్వచ్ఛంద రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్

అనంతపురం జూన్ 14 (నిజం చెపుతాం) ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ గారు గత కొద్ది కాలంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు రక్తదాన శిబిరాములు నిర్వహణలో సహకరించిన వారికి కలెక్టర్ వినోద్ కుమార్ వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం శ్రీ చౌడేశ్వరి సేవా సమితి తరపున ఆర్గనైజర్ బిరే శ్రీరాములు ను ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆహ్వానించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు మీ సంస్థ శ్రీ చౌడేశ్వరి సేవా సమితి రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అని అన్నారు అనంతరం శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు మాట్లాడుతూ జూన్ 14న ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ గారి చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఆపద సమయాల్లో అవసరమైన వారికి మానవతా దృకల్పంతో స్వచ్ఛంద రక్తదానం నకు సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు 18 సంవత్సరాలు నిండి కనీసం 45 కేజీలు బరువు కలిగిన వారు ఎవరైనా లింగ బేధం లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని ప్రతి మనిషి మానవత దృకల్పంతో ముఖ్యంగా యువతీ యువకులు ముందుకు రావాలని రక్తదానం మానవతకు సంకేతమని మనిషి ప్రమాదాల్లో ఉన్నప్పుడు ఆపేసిన సమయాల్లో ఉన్నప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్త సహాయం అవసరమవుతుందని ఈ రక్త సహాయం మనిషికి మానవత్వంతో స్పందిస్తే తప్ప ఏ షాపుల్లోనూ ఏ మాల్ లోను లభించదు కావున ప్రతి మనిషి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని రక్తదాతల దినోత్సవ ప్రాధాన్యతను గురించి శ్రీ చౌడేశ్వరి సేవాసమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు

## గోవిందుడు అందరివాడు -దొరైరాజు (విరాట్)

తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)జూన్ 14.. నిజం చెపుతాం న్యూస్

అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి నిత్యం వెన్నుదన్నుగా నిలిచే నాయకుడు రంగంపేటకి చెందిన ప్రముఖ నాయకుడు ఆళ్ల గోవిందు నియోజకవర్గంలో అందరికీ సుపరిచితులు. ఈయన నల్లమిల్లి విజయానికి విశేష కృషి చేసి అందరి మన్ననలు పొందారు. నల్లమిల్లి ఘన విజయం సాధించి రాష్ట్ర వ్యాప్తంగా విశేష ఆదరణ గల నేతగా కీర్తి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రంగంపేట మండలంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ నేపథ్యంలో రంగంపేట ఎన్డిఏ కూటమి సోషల్ మీడియాలో చురుకైన పాత్ర పోషించే దొడ్డిగుంట గ్రామానికి చెందిన కె.దొరైరాజు(విరాట్) కి గోవిందుతో విశేష అనుబంధం ఉంది. ఈ సందర్భంగా విరాట్ మాట్లాడుతూ... తమ నేత నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజా క్షేత్రంలో విజేతగా నిలవడం చాలా సంతోషం అని, అలాగే ఆళ్ల గోవిందు కృషి తమకు స్ఫూర్తి నింపిందని, భవిష్యత్ లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అత్యున్నత పదవి దక్కాలని, అలాగే గోవిందు కూడా గొప్ప రాజకీయ భవిష్యత్ పొందాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

## కళాజ్యోతి మాజీ డైరెక్టర్ ఆకస్మిక మృతి.. కళాజ్యోతి కార్యవర్గం సంతాపం

ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం) పట్టణంలోని కళాజ్యోతి మాజీ డైరెక్టర్, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఊకా అశ్వత్థ నారాయణ శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. ఈ సందర్భంగా కళాజ్యోతి కార్యవర్గం గౌరవ అధ్యక్షులు వెంకటనారాయణ, అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి రామకృష్ణ, డైరెక్టర్లు వారి స్వగృహానికి వెళ్లి, పూలమాలవేసి, శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి సంతాపమును తెలియజేశారు. ఈ సందర్భంగా కళాజ్యోతి కార్యవర్గం వారు మాట్లాడుతూ ఊక అశ్వత్త నారాయణ కళాజ్యోతికి ఎనలేని సేవలు చేయడం జరిగిందని, వారి సేవలు మరుపు రానివని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనవహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సింగనమల రామకృష్ణ, జగ్గా వేణుగోపాల్, సుంద రేషన్, రమేష్ బాబు, పళ్లెం వేణుగోపాల్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, మధుసూదన్, గూడూరు మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## 24 సార్లు రక్తదానం చేసిన కన్నా వెంకటేష్

ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం)

స్థానిక పట్టణంలోని రక్త బంధం ఆర్గనైజేషన్ సంస్థ నిర్వాహకులు కన్నా వెంకటేష్ 24 సార్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త బంధం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నాలుగు సంవత్సరాల నుంచి అనంతపురం, కడప, కర్నూల్ మా మిత్రుల ద్వారా ఇప్పటివరకు 4500 పైగా బ్లడ్ క్యాంపు ద్వారా, అంతేకాకుండా బత్తలపల్లి ఆర్డిటి హాస్పిటల్ లో తల సేవియా చిన్నారులకు అనునిత్యం రక్తదాతలను పంపించడం జరుగుతోందని తెలిపారు. శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి ధర్మారం నుంచి అనంతపురం దీపు బ్లడ్ బ్యాంకుకు వచ్చి తన ఓ పాజిటివ్ రక్తాన్ని 24వ సారి ఇవ్వడం నాకెంతో సంతోషాన్ని తెలిపారు. నా పుట్టినరోజున సందర్భంగా ఒక నిండు ప్రాణాన్ని కాపాడటం నాకెంతో తృప్తినిచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు 24 రక్త దానాలు 22 తెల్ల రక్త కణాలు మొత్తం 46 సార్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేస్తామని తెలిపారు. అనంతరం బ్లడ్ బ్యాంకు సిబ్బంది, రక్త బంధం ఆర్గనైజేషన్ సిబ్బంది కన్నా వెంకటేశులు అభినందించారు.

## ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధికి సహకరించాలని, కేంద్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రిని కోరిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం)

ప్రపంచంలోనే అతి ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం పట్టు చీరల కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రం నుండి సహాయ సహకారాలు అందించాలని కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగును ధర్మవరం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న సత్య కుమార్ యాదవ్ కేంద్ర మందితో ఫోన్ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ధర్మవరంలో చేనేతలు తనపై ఎంతో నమ్మకంతో అండగా నిలిచి, గెలిపించడం జరిగిందని, వారి రుణం తీర్చుకోవడానికి ధర్మవరంలో మార్కెటింగ్ వ్యవస్థ, టెక్స్టైల్స్ పార్కు, మెగా క్లస్టర్ మంజూరు చేసి, పట్టు పరిశ్రమ అభివృద్ధి చేసేందుకు సహకరించాలని వారు కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై కేంద్రమంత్రి స్పందిస్తూ ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం తాను తప్పకుండా తన ద్వారా సహకరిస్తానని కేంద్ర ప్రభుత్వము నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా తాను త్వరలో ధర్మవరానికి విచ్చేస్తానని వారు హామీ ఇచ్చారు. అనంతరం సత్య కుమార్ యాదవ్ కేంద్రమంత్రి కి ఫోన్లో కృతజ్ఞతలు తెలియజేశారు.

# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

## గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం

హైదరాబాద్,జూన్ 14 ( నిజం చెపుతాం న్యూస్ )

ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్‌దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్‌బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

## విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

➤ మొదటి పేజీ తరువాయి

అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.

## ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం

➤ మొదటి పేజీ తరువాయి

ప్రైవేట్ స్కూళ్లను మూసివేసి.. ప్రభుత్వ పాఠశాలలన్నీ తెరుచుకోవాలనేది తమ ప్రభుత్వ నినాదమని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి పూర్ణ కుంభంతో అధికార యంత్రాంగం స్వాగతం పలికారు. బ్రాహ్మణ వెల్లంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కను నాటి విద్యార్థులతో మంత్రి కోమటిరెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 ఏళ్లయిందని.. అసలైన రాష్ట్రం డిసెంబర్ 3న తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వచ్చిందని చెప్పారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిదని అన్నారు.

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థను పటిష్ట పరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని ఉద్ఘాటించారు. మాజీమంత్రి మల్లారెడ్డి అనురాగ్, గురునానక్ యూనివర్సిటీల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ పాఠశాలలోనే ఏడోతరగతి వరకు తాను చదివానని... తల్లిదండ్రుల తర్వాత పుట్టిన ఊరు చాలా గొప్పదని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులు పెద్దపెద్ద కలలు కని సాకారం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. వచ్చే నాలుగు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి ప్రాజెక్ట్‌ను ప్రారంభించుకుందామని తెలిపారు. డిసెంబర్ లోపు ఈ ప్రాజెక్టులో పూర్తిగా నీళ్లు నింపుతామని అన్నారు. ఇక్కడి చెరువు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. నార్కట్‌పల్లి డిపోనకు మరో వారం రోజుల్లో 20 కొత్త బస్సులు రాబోతున్నాయని చెప్పారు. మూడు -నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రగతి భవన్, ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు, విద్య గురించి కేసీఆర్ తన పాలనలో ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణను కేసీఆర్ చిన్నచూపు చూశారని.. అందుకు నిదర్శనమే మొన్నటి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## కలకలం రేపుతున్న మోహన్ భగవత్ వ్యాఖ్యలు

➤ మొదటి పేజీ తరువాయి

ఉండదు. ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టదంటూ ఆయన పేర్కొన్నారు. దీంతో మోహన్ భగవత్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టించాయి.

అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ శనివారం భేటీ కానున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం వీరిద్దరు భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోనుంది. వీరిద్దరి మధ్య లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు యూపీలో ఆర్ఎస్ఎస్ విస్తరణ తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశముందని తెలుస్తుంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 స్థానాలనే గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ(యూ) తదితర పార్టీల మద్దతు అవసరమైంది. ఇక 2014,2019 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మార్క్ అంటే.. 272 స్థానాలను మించి బీజేపీ స్వయంగా గెలుచుకుంది. కానీ ఈ ఎన్నికల్లో బీజేపీ.. తన లక్ష్యం 400 స్థానాలను పెట్టుకున్నప్పటికీ ఆ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. దీకాక ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుంటే వాటిలో బీజేపీ కేవలం 33 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ, సమాజవాదీ పార్టీలు 42 స్థానాలను గెలుచుకుంది. అదీకాక ఈ ఎన్నికల వేళ బీజేపీ అగ్రనేతలు గర్వంతో ప్రచారం నిర్వహించారని.. అందుకే ఆ పార్టీకి ఎంపీ స్థానాలకు భారీగా కోత పడిందనే అపవాదు పడింది. మరోవైపు గత ఎన్నికల్లో యూపీలో 62 ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారనే ఓ చర్చ సైతం కొనసాగుతుంది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్ జూన్14 (నిజంచెపుతాం ):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాదరగొని ఇంద్రపాల్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి వారి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మండల నాయకులు కుందారపు యాదయ్య, పాలకూర స్వామి గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ ఉప్పరగొని యాదయ్య,దుర్గం జంగయ్య, బండారి యాదయ్య,ఋషి,నేనావత్ లక్ష్మణ్,అందే నరేష్ యాదవ్,దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజ్,బద్దుల యాదగిరి,సింగం కృష్ణ,ఏనుగు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరి ప్రతి పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సు



వలిగొండ జూన్ 14 (నిజం చెపుతాం)

రైతులందరూ తమ పంట పొలాల్లో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించి సేంద్రియ రసాయనిక ఎరువులు సూక్ష్మ పోషకాలు సమపాళ్ళల్లో వాడినట్లయితే నేల ఆరోగ్యం మెరుగుపడి అధిక దిగుబడులు పొందవచ్చని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మన గ్రోమోర్ సెంటర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నారు. పంటలలో వచ్చే పురుగుల, తెగుళ్ళ నివారణ కోసం ముందస్తుగానే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే పెట్టుబడి వ్యయాలు తగ్గి అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. అలాగే వరినారు మడులలో యాజమాన్య పద్ధతులు వివరిస్తూ మోగి పురుగు నివారణ కోసం, వరి నాటు వేయడానికి ఒక వారం ముందుగానే నారుమడిలో 3 శాతం కార్బోఫురాన్ గుళికలు సూచించిన మోతాదులో వాడినట్లయితే ముందస్తుగానే మోగి పురుగును నివారించవచ్చని సూచించారు. అలాగే వానాకాలం పంట ఆసన్నమైనది కాబట్టి విత్తనాల కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించి, గుర్తింపు పొందినవి మాత్రమే ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ ఏరియా ఆపరేషన్స్ మేనేజర్ సురేష్, మార్కెటింగ్ మేనేజర్ జానయ్య, మన గ్రోమోర్ వలిగొండ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, అనిల్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య, రైతులు అంజయ్య, సాలయ్య, పాపయ్య, బాలకృష్ణ, ఉపేందర్, సురేష్, రాములు, కిరణ్, దయాకర్, నరసింహ, స్వామి, జోజప్ప, బాలస్వామి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



సంస్థాన్ నారాయణపురం జూన్ 14 (నిజంచెవుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని 1ఒకటి వ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యానం,బడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార విలువలతో కూడుకున్న ఆహారం ఇస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బొల్ల జయమ్మ,ఆయా,పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి స్ఫూర్తితో రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలి



సంస్థాన్ నారాయణపురం జూన్ 14 (నిజంచెపుతాం):భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర నూతన చిహ్నాన్ని రూపొందించాలని ధర్మ సమాజ్ పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు కొప్పు సంజీవ్ డిమాండ్ చేశారు.ధర్మసమాజ్ పార్టీ తరఫున ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు తాము ప్రభుత్వానికి నివేదించిన ప్రతిపాదన నమూనా చిత్రాన్ని ఆమోదించాలని శుక్రవారం నారాయణపురం మండల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ధర్మసమాజ్ పార్టీ నమూనా ప్రతిపాదన చిత్రంలో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్,ఉస్మానియా యూనివర్సిటీ,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్,పండగ సాయన్న,సమ్మక్క సారలక్క చిత్రాలు ఉన్నాయని తెలిపారు.అణగారిన వర్గాల పోరాట యోధుల స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ మహనీయులను చిహ్నంలో పొందుపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొప్పు సంజీవ్,మండల నాయకులు జలంధర్,సాయికుమార్,సందీప్, నగేష్,నవీన్,మధు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ బాధితులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం**



వలిగొండ జూన్ 14 (నిజం చెపుతాం)

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి ఎంపీ నేటి స్థానిక జిల్లా మంత్రి భువనగిరి ఎమ్మెల్యే, ఎంపీ లు త్రిబుల్ ఆర్ బాధితులకు మేము అధికారంలోకి వస్తే అలైన్మెంట్ ను మారుస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణం కోసం ముందు చేసిన అలైన్మెంట్లు మార్చి చిన్న, సన్నకారు రైతులకు చెందిన భూములను కోల్పోయే విధంగా రోడ్డు నిర్మాణం కోసం మార్పులు, చేర్పులు చేసిందన్నారు. దీనిపై భూ నిర్వాసితులతో పాటు రైతు సంఘాలు సంస్థలు అనేక రాజకీయ పార్టీలు ఆందోళన నిర్వహించాయన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేటి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మమ్మల్ని ఎమ్మెల్యే ఎంపీలుగా గెలిపిస్తే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని చెప్పి, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారా? లేదో దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని వర్కట్ పల్లి, గోకారం, పహిల్వాన్ పురం, పొద్దుటూర్, రెడ్లరేపాక ఐదు గ్రామాల్లో ఈ రోడ్డు రావడంతో అనేకమంది చిన్న సన్నకారు రైతులు తమ భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. మరొకపక్క చౌటుప్పల్ ఆర్డీవో జంక్షన్ల కోసం 103 ఎకరాలు భూసేకరణ చేయాల్సి వస్తుందని దీనికి ప్రభుత్వం జీవో కూడా జారీ చేసిందని ప్రకటించారన్నారు. రైతులు భూములు ఇవ్వమని తెగేసి చెబుతున్న మళ్లీ రైతులతో ఆర్డీవోల పరిధిలో అభిప్రాయ సేకరణ చేయాలని పాస్ పుస్తకాలు మిగతా డాక్యుమెంట్లు తీసుకురావాలని అధికారులు ఆదేశించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక జిల్లా మంత్రి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వెంటనే స్పందించాలని అలైన్మెంట్లు మార్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% రాయితీ కల్పించాలి



జిల్లా కలెక్టర్ కు వినతి పత్రమును అందజేసిన..టీజెయు అధ్యక్షుడు ఎండీ.షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 14(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న జిల్లా కార్యాలయంలో కలెక్టర్ హనుమంతు కె జెండగే కలిసి వారు జర్నలిస్టుల పిల్లలు ప్రైవేటు పాఠశాలలో ఫీజుల చెల్లింపుల సమస్యను గత సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన 50% రాయితీని ఈ సంవత్సరం కూడా జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు 50% రాయితీ అందించాలి అని కోరుతూ..జిల్లా కలెక్టర్ కు వినతి పత్రమును అందజేశారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్, జర్నలిస్టు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం



పాల్గొన్న ఎంపీటీసీ బుడిగె రేణుక పెంటయ్య గౌడ్

రాజపేట,జూన్14(నిజంచెపుతాం) మండలంలోని ఈ రఘునాధపురం గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సంవత్సరం పాఠశాలలో చేరిన ఒకటవ తరగతి విద్యార్థులకు స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్,మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి. విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల తరఫున పలకలు,బలపాలను విద్యార్థులకు ఇచ్చి అక్షరాలను దిధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, ఏఏపీ చైర్మన్ కల్వకుంట్ల కవిత, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటిస్తా ప్రజాసమస్యలను పరిష్కరిస్తా



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు జూన్ 14 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ లో పాల్గొన్న ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో పర్యటిస్తా పారిశుద్ధ్య పనుల్లో జాప్యం లేకుండా చూడాలని అన్నారు.ప్రతి మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో అందరూ అధికారులు పాల్గొనాలని,పారిశుద్ధ్య పనుల్లో భాగంగా,చెత్తను ఆలేరు పెద్ద వాగులో వేయకుండా,డంపింగ్ యార్డ్ ను వాడలన్నారు.అలేరు మున్సిపాలిటీ లో టాక్స్ చెల్లిస్తున్నారా లేదా అని ఆడిగి తేలుసుకున్నారూ.పట్టణంలో నూతన నిర్మాణలను ఎక్కడ ఎక్కడ జరుగుతున్నాయో పూర్తి సమాచారం మున్సిలల్ అధికారుల వద్ద ఉండాలన్నారు.అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే నోటీసులు అందజేసి చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకోవాలన్నారు.పట్టణంలో జూన్ 18 - 20 తేదీల్లో అన్ని వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు.ఈ సమావేశంలో బీర్ల ఐలయ్య తో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటు



కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్

సంస్థాన్నారాయణపురం జూన్14(నిజంచెపుతాం ):తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఏర్పాటు చేశారని కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ టేకుమట్ల నగేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత ప్రభుత్వంతో పోలిస్తే నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రారంభం రోజే స్కూల్ యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించారు.పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు అదేవిధంగా డిజిటల్ క్లాసులు కంప్యూటర్ల ఏర్పాటు నూతనంగా మంచినీటి సరఫరాలు,నాణ్యమైన విద్యను అందించే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐలు పోస్టర్ ఆవిష్కరణ



ఆలేరు జూన్ 14 (నిజం చెపుతాం)

జూన్ 15,16 తేదీలలో ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టు ఆవరణలో జరిగే ఐలు రాష్ట్ర క్లాసు లను జయప్రదం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక కోర్టు ఆవరణలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్,సీస శ్రీనివాస్,చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన మాధవరెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్వి నాయకులు



ఆత్మకూర్(ఎం) జూన్ 14 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహాదేవ రెడ్డిని ఆత్మకూర్ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థి అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అహ్మద్ ఆలేరు నియోజకవర్గ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు పంజల రాజు గౌడ్ విద్యార్థి విభాగం మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి గట్టు విశాల్ నాతి వినయ్ ఎలగందుల సాయికుమార్ కొమరాజుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ప్రభుత్వ విప్ ను ఘనంగా సన్మానించిన ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్

రాజాపేట,జూన్14 (నిజంచెపుతాం)

మండలంలోని రఘునాథపురం గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవంలో కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులైన శ్రీదేవి భూదేవి సమేత స్వామివార్లను కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి మంగళ వాయిద్యాలు బాజా బజంత్రీలు,వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణాన్ని కన్నుల పండువగ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అనంత ఎమ్మెల్యే ను స్థానిక ఎంపిటిసి బుడిగె రేణుక పెంటయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలయ చైర్మన్ చింతకింది రాందాస్, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి,మాజీ సర్పంచ్ శ్రవణ్, నమిలే మహేందర్ గౌడ్,బింగి రమేష్,బల్ల యాదేశ్,ఇంజ నరేష్, బొంత సుధాకర్, డొంకెన భాస్కర్ పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్ అందజేత



వలిగొండ జూన్ 14 (నిజం చెపుతాం)

మండలంలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెం కి చెందిన సింగిరెడ్డి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఎల్ఓసి కి అప్లై చేసుకోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయల చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు, కొంతం వెంకట్ రెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి, కొంతం నర్సిరెడ్డి, చిలుగూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవదను అరికట్టాలని ఎస్సై కి వీ.హెచ్.పి వినతి

రాజాపేట,జూన్14(నిజంచెపుతాం)



రాజాపేట మండలంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపేట పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం అందజేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా రాజాపేట మండలంలో, పరిసర గ్రామాలలో అక్రమంగా గోహత్యలు విచ్చల విడిగా గోవధ జరుగుతున్నదని,హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా శాంతి భద్రతలకు ఆటంకం కలుగకుండా చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయం గురుంచి పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికీ గోవధలు ఆగడం లేదని తగిన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని రాజపేట ఎసై సుధాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజాపేట అధ్యక్షులు భోగ జ్ఞానేంధర్, వి.హెచ్. పి జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సంతోష్ రెడ్డి,బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్,కోయ అమర్,అయిరేని శ్రీధర్,పబ్బోజు శ్రీధర్,రేగొండ మాధవ్,వెంకటేష్,కృష్ణ. చింటూ,ప్రవీణ్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## జాల పాల సొసైటీ చైర్మన్ గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



రాజాపేట,జూన్14(నిజంచెపుతాం)
రాజపేట మండలం జాల మదర్ డైరీ పాల సొసైటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించగా,చైర్మన్ గా గొల్లపల్లి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కొత్త డైరెక్టర్లుగా కొండం ప్రభాకర్ రెడ్డి,కొల్లూరి కనకయ్యలను ఎన్నుకున్నారు. తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఇతర డైరెక్టర్లు గ్రామ పెద్దలు పాల సొసైటీ సభ్యులు రామ్ రెడ్డిని సన్మానించారు.

## మృతుని కుటుంబానికి 50 కెజిల బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్



మోటకొండూరు: జూన్ 14(నిజం చెపుతాం)
మోటకొండూరు మండల కేంద్రంలోని ఇటీవల అనారోగ్యంతో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన దేవరకొండ రమేష్ గారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ పరామర్శించి 50కేజీ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కుమారస్వామి, దేవరకొండ శీను దేవరకొండ కృష్ణ చారి, దేవరకొండ శంకరాచారి, సత్యనారాయణ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో డ్రైవర్ మృతి



అడవిదేవులపల్లి:జూన్ 14(నిజం న్యూస్)
అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పచ్చిపాల లక్ష్మీనారాయణ వయస్సు (30) ఈరోజు ఉదయం ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన తుమ్మల ఏడు కొండలు వద్ద మృతుడు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అదే క్రమంలో త్రిపురారం గ్రామానికి కిరాయికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఉదయం 5 గంటలకు ముదిమాణిక్యం గ్రామానికి తిరిగి వెళుతూ అడవి దేవులపల్లి గ్రామ శివారులోని పెద్దింటి కొండలు వ్యవసాయ భూమి వద్దకు రాగానే మృతుడు నడుపుతున్న ట్రాక్టర్ రోడ్డు పక్కన గల రాయి ఎక్కటంతో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. మల్టీ కొట్టగానే మృతుడు పచ్చిపాల లక్ష్మీనారాయణ కింద పడటంతోతలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి పచ్చిపాల సౌదమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.మృతుడికి వివాహం కాలేదు.

## ఐడియా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత సిమ్ కార్డు అందజేత




ఆలేరు జూన్ 14 (నిజం చెపుతాం)
ఐడియా డిస్ట్రిబ్యూటర్ వారు టెలికం సమాచార సేవలు ఆలేరు పట్టణ ప్రజలందరికీ ఆర్థికంగా ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వోడాఫోన్ ఐడియా డిస్టిబూటర్ ఆధ్వర్యంలో వినియోదారులక ఉచితంగా ఒక నెల కాల్స్ డేటా తొ వోడాఫోన్ సిమ్ కార్డులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐడియా డిస్ట్రిబ్యూటర్ ఐడియా శ్రీనివాస్,సిద్ధి వినాయక మొబైల్ ప్రోప్రైటర్ సంపత్,సేల్స్ మెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కోదాడ,జూన్14(నిజం చెపుతాం)
ఈరోజు కోదాడ మున్సిపల్ పరిధిలో తమ్మర బండ పాలెం గ్రామం ( బండ పాలెం ) లో డ్రై డే అండ్ ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మూడో వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు హెల్త్ డిపార్ట్మెంట్ సబ్ క్యూటర్ మాండన సుదర్శన్ మున్సిపల్ అధికారి యాదగిరి ఆర్పీలు, వార్డ్ ఆఫీసర్లు, ఏఎన్ఎం ప్రమీల ఆశా కార్యకర్తలు, మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు పైన పేర్కొన్న వివిధ హోదాలో ఉన్న పెద్దలు మాట్లాడుతూ మీ యొక్క గృహముల చుట్టూ చెత్తాచెదారం,మురికి నీరు లేకుండా ఎవరికి వారే స్వచ్ఛందంగా మీయొక్క పరిసర ప్రాంతాల శుభ్రంగా చేసుకొని సీజన్లో వచ్చే వ్యాధులు అరికట్టగలరని చెప్పడం జరిగినది.

## వెంపటిలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం




తుంగతుర్తి ప్రతినిధి జూన్ 14 నిజం చెపుతాం
మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ గారు మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు,రెండు జతల యూనిఫామ్స్ , అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన,నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గురుకుల, నవోదయ,క్రీడా పాఠశాలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించా లన్నారు. వెంపటి గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాల లో చేర్పించుటకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోరుకొప్పుల ఉమారాణి ఉపాధ్యాయ బృందం భీవనపల్లి శ్రీనివాస్,పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్, రమాదేవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## తెలంగాణలో పడి లేస్తున్న తెలుగుదేశం




హైదరాబాద్ జూన్ 14 నిజం చెప్పుతాం:
తెలంగాణ లో బలం పుంజుకుంటున్న తెలుగుదేశం పార్టీ...
%దీ=ూ% పార్టీ నుంచి కీలక నేత, ఓ మాజీ మంత్రి తెలంగాణ తెలుగుదేశం పార్టీ బాధ్యతలు స్వీకరించే అవకాశం...?ఇప్పటికే ఆతలాకుతలం అయినా %దీ=ూ% నాయకులు అటు కాంగ్రెస్ కు పోలేక.... ఇటు %దీ=ూ% పరిస్థితి బాగా లేకపోవడం తో తెలుగుదేశం వైపు చూస్తున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం...?
గతం లో మాజీ తెలుగుదేశం నాయకులతో నిండిపోయిన %దీ=ూ% పార్టీ.... %దీ=ూ% పార్టీ పతనం అవ్వడం తో తిరిగి తెలుగుదేశం లోకి చేరేందుకు %దీ=ూ% మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే లు కలిసి తిరిగి తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ కి పునర్జీవం పోసేందుకు ఒకరికి ఒకరు మంతానాలు జరుపుతున్నట్లు సమాచారం...
ఆంధ్రప్రదేశ్ లో బంపర్ మెజారిటీ తో అధికారం చెప్పట్టిన తరువాత, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ పోటీ లో ఉంటుంది అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు తో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడిన తరువాత ఒక్కసారిగా తెలంగాణ తెలుగుదేశం లో మారిన పరిణామాలు...
ఆంధ్రప్రదేశ్ లో కూటమి బలం గా ఉండటం... అలాగే తెలంగాణ తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తలు కొదవ లేకుండా ఉండటం.. బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలవడం, జనసేన కూడా కొన్ని ప్రాంతాల్లో బలం గా ఉండటం తో %దీ=ూ% నాయకుల చూపు ఒక్కసారి గా తెలుగుదేశం వైపు చూస్తున్నట్లు సమాచారం..?
ఏది ఏమైనా %దీ=ూ% లో ఉన్న నాయకులు కెసిఆర్ పై నమ్మకం లేకపోవడం, కవిత అరెస్ట్, భవిష్యత్ లో %ఖు=%, కెసిఆర్ కూడా అరెస్ట్ అవుతారు అంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో... ఎంతో మందికి రాజకీయ బిక్ష పెట్టిన పార్టీ తెలుగుదేశం అని గ్రహించి, తెలుగుదేశం పార్టీ లోనే ఉండటం మంచిది అని భావిస్తున్నా కొందరు %దీ=ూ% సీనియర్ నాయకులు, మంత్రులు,కొందరు ఎమ్మెల్యే లు... తెలంగాణ తెలుగుదేశం పార్టీ బాధ్యతలు స్వీకరించే ఆ కీలక నాయకుడిని బట్టి భవిష్యత్ లో తెలంగాణ లో సైలెంట్ గా ఉన్న నాయకులు అంత దాదాపు టీడీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం...?

## గోవులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకటి. వెంకన్న గౌడ్
తుంగతుర్తి ప్రతినిధి జూన్ 14 నిజం చెపుతాం
మండలం తుంగతుర్తి గ్రామంలో గొట్టిపర్తి గ్రామ సీనియర్ నాయకుడు చీకటి వెంకన్న గౌడ్స్ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశం ప్రకారం గోవులు జంతువులు కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని శు క్రవారం తెలిపారు.
హైకోర్టు: బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరఫు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.. కావున గోవులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని పేర్కొన్నారు

## కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ



ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రియాంక
డిజిటల్ బోర్డుల ప్రారంభం
గరిడేపల్లి జూన్ 14 (నిజం చెపుతాం)
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రియాంక చేతుల మీదుగా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకములు, రాత పుస్తకములు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగినది. మరియు 3 డిజిటల్ బోర్డులను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం ఇచ్చే అన్ని సౌకర్యాలను వినియోగించుకొని బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని, తద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అందరూ ఇష్టంగా కష్టపడి చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని బోధన లభిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి. శ్యాం ప్రసాద్, ఎంపీడీవో శ్రీమతి వనజ, తహసిల్దార్ శ్రీమతి బి కవిత, ఎంపీపీ పిండం సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ షేక్ మున్నిషా చాంద్ పాషా, ఎంపీఓ షేక్ మౌలానా, ఏపిఎం శ్రీనివాస్, ఏ ఈ కురుమయ్య, ఎపిఓ సురేష్, వరుణ్ ప్రధానోపాధ్యాయులు ఎం సువర్ణ, పి.ఉమా, సి ఆర్ పి లు రామకృష్ణ, అశోకు, వెంకటేశ్వర్లు, కళాకారుడు బాదె నరసయ్య, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంజూరు అయిన లింకు రోడ్లను పరిశీలించిన పంచాయతీరాజ్ అధికారులు



గరిడేపల్లి జూన్ 14 (నిజం చెపుతాం)
తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల %డ% పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కల్మలచెరువు గ్రామం నుండి చుట్టుపక్కల గ్రామాలు గానుగబండ, చెవ్వారి గూడెం, పాలకవీడు, బొత్తలపాలెం, సీత్లతండ, సోమ్లా తండ గ్రామాలకు మంజూరు అయినటువంటి లింక్ తారు రోడ్లను, పంచాయతీ రాజ్ ఎస్ఇ రామకృష్ణ, ఇఇ వెంకటయ్య, డిఇ కోటి రెడ్డి, ఏఈ ప్రదీప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, కల్మలచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, గరిడేపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నట్టే చిన వెంకయ్య,మాజీ వార్డ్ నెంబర్ అమరవరపు ప్రేమ్ కుమార్, అమరవరపు గిరి తదితరులు పాల్గొన్నారు.

## కోణాయి గూడెంలో దేవాలయాల ప్రథమ వార్షికోత్సవం



గరిడేపల్లి జూన్ 14 (నిజం చెపుతాం)
గరిడేపల్లి మండలం కోనాయి గూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ, అంకాలమ్మ, పోతురాజు దేవతల మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వార్ల ప్రతిష్ట మహోత్సవం నిర్వహించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గ్రామ దేవతలకు ప్రథమ వార్షికోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించడమైనది. గ్రామం లోని మహిళా భక్తులు బోనాలు ఎత్తుకొని మేళ తాళాలతో అమ్మవారి వద్దకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమాల లో రాయప్రోలు శ్రీరామయ్య శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి శ్రీ దుర్గా,శ్రీ సూక్తం తో అభిషేకము, సహస్రనామార్చన, విశేష పుష్పాలంకరణ, నిరాజనం, మంత్ర పుష్పం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




పెన్ పహాడ్ జూన్14(నిజం చెపుతాం)
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రం లో డ్రై డే అండ్ ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా వివిధ దుకాణాల ముందు భారీ ఎత్తున పేరుకుపోయిన చెత్త వివిధ రకాల ప్లాస్టిక్ వస్తువులు రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు చెత్త పేరుకుపోవడంతో గ్రామపంచాయతీ నుంచి దుకాణ్ లు యజమాని చనగాని హుస్సేన్, మామిడి దయాకర్ కు పెన్ పహాడ్ ఎం పీ ఓ నరేష్ నోటీస్ లు అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిబంధనలకు వ్యతిరేకంగా మరే ఇతర వస్తువులు వీధులలో వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గ్రామంలో వీధులలో ఇరువైపుల ఉన్న పచ్చని చెట్లను ప్రతి ఒక్కరు బాధ్యతగా పెంచాలని ఆయన అన్నారు. మండల వైద్యాధికారి స్రవంతి ప్రజలకు పలు సూచనలు ఇస్తూ పాత టైర్లల్లో, పాత కుళాయిలలో, నీటి తొట్టిలో నీరు నిలువ ఉండడం వలన తోక పురుగులు ఏర్పడి ప్రజలు అనారోగ్యం పాలయ్య అవకాశం ఉన్నది గనుక శీతల వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శివకుమార్, ఏఎన్ఎంలు దుర్గమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు ఉరిమల ,విజయ, శ్రావణ్ కుమార్ ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## చేయి చేయి కలిపారు..... కాలువ తీశారు

- వీధిలో నీళ్లు ఆగడానికి... మాజీ సర్పంచ్ ...నిర్లక్ష్యమే.
- కొన్ని వీధుల్లో... ఇల్లు లేని కాడ రోడ్డు వేశారు ... మనుషులు ఉన్న చోట సిసి రోడ్డు.. వెయ్యకపాయే.



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 14 నిజం చెపుతాం

గత కొన్ని సంవత్సరాలుగా.. దవాఖాన పక్క సందు నుండి పోలీస్ స్టేషన్ కి వెళ్లేదారి వర్షం పడితే చెరువు లాగా మారి వీరివాసులకు ఇబ్బందిగా మారాయి. ఈ పరిస్థితిని స్థానిక ఎంపీడీవో కార్యదర్శి కి తెలియపరచగా జెసిబి సహాయంతో దవాఖాన గోడ పక్కనుండి కాలువ తీసి వెళ్లిపోయారు. వర్షం పడితే మాత్రం నీరు కాలువ ద్వారా పోకుండా అక్కడే నిలిచిపోయింది. దీనితో మూలిగే నక్కపై తాటి పండు వడ్డట్టు చందంగా వీధివాసుల పరిస్థితి దాపురించింది. తిరిగి మళ్లీ రెండు రోజుల తరబడి వర్షం పడడంతో పూర్తిగా జలమయమైంది. దీనితో కార్యదర్శికి చెప్పినా గాని తిరిగి గ్రామ పంచాయతీ సిబ్బంది రాలేదు పనిచేయలేదు. వీధి మహిళలు వాసులు ఏకమై గడ్డపార,పార చేత పట్టి చెయ్యి చెయ్యి కలిపి కాలువలను చెత్తాచెదారం ఏరివేసి కాలువను త్రవ్వగా అప్పుడు కొద్ది కొద్దిగా నీరు, డ్రైనేజీ గుండా బయటకు పోతుంది. ఏది ఏమైనా జరిగిన సంఘటన పట్ల ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ వహించి ,కార్యదర్శితో పూర్తిస్థాయిలో, గ్రామపంచాయతీ సిబ్బందితో తక్షణమే కాలువను మరమ్మత్తు చేయవలసిందిగా విధి వాసులు కోరుతున్నారు

## చిరు వ్యాపారాలు ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు తప్పవు

కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్-



కోదాడ,జూన్14(నిజం చెపుతాం)

చిరు వ్యాపారులు ఫుట్ పాత్ ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. కోదాడ పట్టణం లో ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారుల ఫుట్ పాత్ పై చట్ట విరుద్ధంగా ఫుట్ పాత్ పై వ్యాపారం నిర్వహించడం ద్వారా వాహనాలకు మరియు పాదచారులకు నడవడానికి వీలు లేకుండా ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు పాదచారులకు ఫుట్ పాత్ లేనందువలన పాదచారులు రోడ్డుపై నడవడం ద్వారా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి ఫుట్ పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హోంగార్డు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి ఆర్ట్ క్రియేషన్స్ లో సర్కార్ శివ షూటింగ్



కోదాడ,జూన్14(నిజం చెపుతాం)

శ్రీ రాఘవేంద్ర స్వామి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ సమర్పణలు బుడిగం నరేష్ రోడ్డవేని శ్రీనివాస్ ప్రొడ్యూసర్లుగా నిర్మిస్తున్న సర్కార్ శివ షూటింగ్ కోదాడ అనురాగ్ కాలేజీలో షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకల్ కళాకారులు ప్రోత్సాహిస్తున్నటువంటి కళా యాజమాన్యానికి ప్రొడ్యూసర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హీరో కాసాని శివ, హీరోయిన్ మేఘన, నటులు ప్రభాకర్ రావు, మల్లికార్జున్, సత్యనారాయణ, సాయి, మైనారిటీ సైదయ్య, శ్రీ లక్ష్మి, రాకేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి....

కోదాడ,జూన్14(నిజం చెపుతాం)

కోదాడ పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సమీపంలో చోటు చేసుకున్నది.మృతుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పొందూరు హనుమయ్య (52) గత 20 సంవత్సరాల నుండి గేదెల మేపుకుంటూ పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పొందూరు హనుమయ్య సొంత గ్రామం నల్లబండగూడెం గత 30 సంవత్సరాల క్రితం గుడిబండ రోడ్డు లోనే భవాని నగర్ కోదాడలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం నాడు మేతకు గుడిబండ రోడ్డు సమీపంలో గేదెలను తోలుకొని వెళ్ళినాడు.సుమారు మూడు గంటల సమయంలో వర్షం పడుచుండగా గేదెలను తోలుకొని ఇంటికి వద్దామనుకునే సమయంలో ఒక్కసారిగా మెరుపులు రావడంతో పిడుగు పడి హనుమయ్య అక్కడికక్కడే మృతి చెందినారు. హనుమయ్యకు ఒక కూతురు ఒక కుమారుడు కలరు ఇద్దరికీ వివాహమైనది.

## వయోజన బీసీజీ టీకా కార్యక్రమం.. డాక్టర్ ప్రదీప్



ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం) మండల రూరల్ దర్శనమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రావులచెరువు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర లో ఎఫ్ పి సి వైద్య చికిత్స పొందాలని డాక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన బీసీజీ టీకాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ టీకాను 60 సంవత్సరాల దాటిన వారికి చక్కెర వ్యాధి గ్రస్తులకు పొగాకు సిగరెట్లు తాగు వారికి బరువు తక్కువ గలవారికి టీవీ వ్యాధి గతంలో వచ్చి నయమైన వారికి వారి ఇంటి కుటుంబ సభ్యులకు అందరకు కూడా వేయడం జరుగుతుందని తెలిపారు వేయడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెంచుతుంది ఆరోగ్యంగా ఉంటారు గర్భవతులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య చికిత్సలు పొందాలని వివిధ పరీక్షలను చేయించుకోవాలి తదుపరి గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టిక ఆహారం గురించి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మేలు మేలసిస్టెంట్ బ్రహ్మానందం రెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఎమ్మెల్యే హెచ్ పి పరిమళ, ప్రవీణ్ కుమార్, ఆశా వర్కర్లు సావిత్రమ్మ, సరస్వతి, నాగేంద్రమ్మ, నారమ్మ, పాల్గొన్నారు

## స్వచ్ఛంద రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




అనంతపురం జూన్ 14 (నిజం చెపుతాం) ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ గత కొద్ది కాలంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు రక్తదాన శిబిరాములు నిర్వహణలో సహకరించిన వారికి కలెక్టర్ వినోద్ కుమార్ వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి అనంతపూర్ కి చెందిన జుట్టూరు మహేష్ బాబుకి ఇప్పటివరకు దాదాపు 77 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా నేడు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ ఆహ్వానించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు మీ సంస్థ రక్త బంధం ఆర్గనైజేషన్ రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టురు మహేష్ బాబు ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అని అన్నారు అనంతరం రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టూరు మహేష్ బాబు మాట్లాడుతూ జూన్ 14న ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఆపద సమయాల్లో అవసరమైన వారికి మానవతా దృకల్పంతో స్వచ్ఛంద రక్తదానం నకు సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు 18 సంవత్సరాలు నిండి కనీసం 45 కేజీలు బరువు కలిగిన వారు ఎవరైనా లింగ బేధం లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని ప్రతి మనిషి మానవత దృకల్పంతో ముఖ్యంగా యువతీ యువకులు ముందుకు రావాలని రక్తదానం మానవతకు సంకేతమని మనిషి ప్రమాదాల్లో ఉన్నప్పుడు ఆపేసిన సమయాల్లో ఉన్నప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్త సహాయం అవసరమవుతుందని ఈ రక్త సహాయం మనిషికి మానవత్వంతో స్పందిస్తే తప్ప ఏ షాపుల్లోనూ ఏ మాల్ లోను లభించదు కావున ప్రతి మనిషి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని

రక్తదాతల దినోత్సవ ప్రాధాన్యతను గురించి రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మహేష్ బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం మహాదానం... రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నర్సింహులు




ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం) రక్తదానం మహాదానమని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బిఐ కాలనీలోని మధు కంటి వైద్యశాలలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ జిల్లా ఆర్టిఓ హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ నరసింహులు, హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు కులాలకు అతీతంగా రక్తదాన కార్యక్రమం మహా కార్యము అని తెలిపారు. ఒకరు ఇచ్చే రక్త దానం మరొకరికి ప్రాణదానం అవుతుందని తెలిపారు. రక్త దాతలు కండి, మరెన్నో ప్రాణాలను నిలబట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి చుక్క రక్తము నేలకు వర్షము లాంటిదని, మనలోని రక్తం మరొకరికి రక్తదానం చేయడం వలన అది దైవ సేవ అవుతుందని తెలిపారు. రక్తదానానికి వెలకట్టలేనిమని, మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. మన కోసం బతుకుతే లాభం లేదు, పరుల కోసం జీవిస్తే పరమార్ధం తెలిసినట్లే రక్తదానం చేయాలని తెలిపారు. మనిషిగా జన్మించినందుకు రక్తం ధారపోస్తే మరో ప్రాణం సగౌరవంగా ప్రాణాలను నిలిపే ఔషధంగా మారుతుందని తెలిపారు. సోదర భావం రక్త దానముతో ముడిపెట్టాలని, మానవత్వాన్ని చాటి మనిషిగా ఉండాలని తెలిపారు. ప్రాణం పోసే రక్త దాతలుగా అవ్వాలని మహాదాతగా సమాజంలో మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. మనం ఇచ్చే రక్త దానం గర్భిణీలకు, బాలింతలకు, తల సేమియా బాధితులకు, ప్రమాదంలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ప్రతి వ్యక్తికి ఎంతగానో రక్తం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని డాక్టర్ నరసింహులు తోపాటు వారి సతీమణి జయశ్రీ కూడా పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రాష్ట్ర పేద ప్రజలకు మెరుగైన వైద్యమును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తప్పక సేవలు అందిస్తారు...



జాతీయ చేనేత మహిళ నాయకురాలు సంకారపు జయ శ్రీ.

ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం) రాష్ట్ర పేద ప్రజలకు మెరుగైన వైద్యమును రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తప్పక తమ సేవలు అందిస్తారని జాతీయ చేనేత మహిళా నాయకురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ కు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కేటాయించడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి క్లిష్టమైన ధర్మవరం పట్టణంలో బీసీ అభ్యర్థిగా 50 సంవత్సరాలు తర్వాత ఎన్డీఏ బిజెపి అభ్యర్థిగా ధర్మవరం నియోజకవర్గంలో సత్య కుమార్ యాదవ్ ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించడం జరిగిందన్నారు. 28 రోజుల్లో అకుంఠిత దీక్షతో రోజు 50 కిలోమీటర్లు తిరుగుతూ నియోజకవర్గ ప్రజలకు పలకరిస్తూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఏప్రిల్ 13వ తేదీ అర్ధరాత్రి వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం పట్ల కూడా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాము మంత్రి పదవి ఆశించడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి పేదవానికి అన్ని రకాల వైద్య చికిత్సలు అందిస్తారని, ప్రభుత్వ ఆసుపత్రి పనితీరును కూడా మెరుగుపరుస్తారని వారు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి సామ్రాట్లు




ధర్మవరం జూన్ 14 (నిజం చెపుతాం) ప్రభుత్వశాఖల్లో దీర్ఘకాలికంగా ఉద్యోగులు, అధికారులు తిష్ఠ వేయడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అధికారులు ఒకే ప్రాంతంలో పనిచేస్తున్నప్పటికినీ వారిని కదిలించడం లేదు. వారు ఆడిదే ఆట పాడిందే పాటగా మారింది. ఓ వైపు బదిలీలు లేకపోవడం మరోవైపు పదోన్నతులు కూడా కల్పించక పోవడంతో సంబంధిత శాఖలో ఎక్కడా వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి తయారైంది. సంవత్సరాల కొద్ది ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులకు స్థానచలనం కల్పించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందా లేదా అనేది చూడాల్సి ఉంది. ధర్మవరంలో పోలీసు ఉన్నతాధికారి కర్నూలు జిల్లా కేంద్రంలో కర్నూల్ టు అనంతపురం నేషనల్ హైవే హెచ్పి పెట్రోల్ బంక్ సమీపంలో మూడు కోట్లు తో గృహ నిర్మాణం చేపట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. గత రెండు సంవత్సరాలుగా ధర్మవరం పోలీస్ స్టేషన్ లో వైయస్సార్సీపి నాయకులకు అనుకూలంగా పనిచేస్తూ ల్యాండ్ సెటిమెంట్లు, భూకబ్జాలు , మరియు వడ్డీ వ్యాపారస్తులు పైన వచ్చే ఆరోపణలను ఫిర్యాదుగా తీసుకోకుండా ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు నమోదు చేసి కోట్ల రూపాయలు సంపాదన చేసినట్లు ధర్మవరం ప్రజలువిమర్శిస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారికి ఇంకో ఏఎస్ఐ తోడు కావడంతో ఏది జరిగిన వారి కనుసన్నల్లోనే జరగడం వారు చెప్పిందే వేదం, దీనివల్ల ఆ ఇద్దరు అధికారులు భారీగా సంపాదనపరులుగా మారారని తెలుస్తోంది. పోలీసు ఉన్నతాధికారి ఇక్కడ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన చేస్తున్నటువంటి అవినీతి ఆరోపణల పైన ఏ పత్రికల్లో కూడా వార్తల రాకపోవడం హాస్యాస్పదంగా ఉందని భావిస్తున్నారు. ఇటువంటి అధికారుల పైన పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు ఇంతవరకు అన్నది ధర్మవరం ప్రజలకు ప్రశ్నార్ధకంగా మారింది. అవినీతికి నిలయం ధర్మవరం రెవెన్యూ కార్యాలయం. గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం రెవెన్యూ కార్యాలయం అవినీతి కార్యాలయంగా మారిపోయిందని ధర్మవరం ప్రజలు భావిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన స్థలాలు, భూములు, విపరీతంగా పేర్లను మార్పిడి చేసి కొంత మంది నాయకులకు కట్టబెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉన్నటువంటి తాసిల్దారులు భారీ స్థాయిలో స్థలాలు, భూ కబ్జాలు, ప్రభుత్వ డీఫాం భూములు, తమ ఇష్టారాజ్యంగా ఎవరికి పడితే వారికి పట్టాలు చేసి ఇచ్చినట్లు కూడా తెలుస్తుంది. దీనివల్ల గతంలో అనేకమంది చాలా నష్టపోయి దినవస్థలో ఉన్నట్లు కూడా సమాచారం వినపడుతోంది. ఏ భూమి మీద రిజిస్ట్రేషన్ చేస్తాం.ఇకపోతే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గత ప్రభుత్వ హయాంలో అనేక భూములు స్థలాలు, ప్రభుత్వ స్థలాలు సైతం రిజిస్ట్రేషన్లు కొనసాగించినట్లు కూడా సమాచారం. వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఆయా శాఖల్లో పని చేస్తున్న కొంతమంది అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. డాక్యుమెంట్ రైటర్లతో కుమ్మకై ౘ. భూముల రిజిస్ట్రేషన్‌ను బట్టి ధరలు నిర్ణయించి, వసూలు చేస్తున్నారు. క్రయవిక్రయాల సమయంలో కిరికిరి చేసే అవకాశం ఉండటంతో విక్రయదారులే కాదు కొనుగోలుదారులు సైతం వారు అడిగినంత ఇచ్చి భూములు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు.ఎప్పటికప్పుడు ఆయా మండలాల్లో పర్యటించి, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో పేరుక పోయిన ఫైళ్లపై ఆరా తీయాల్సిన ఉన్నతాధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.ప్రభుత్వ కొలువును అడ్డుపెట్టుకొని ఆదాయానికి మించి ఆస్తులు పోగేస్తున్న పలువురు అక్రమార్కులపై . అందులో భాగంగా బాధితుల నుంచి ఫిర్యాదు రావడమే ఆలస్యం...వలపన్ని అక్రమార్కుల భరతం పడుతున్నారు. ఒకప్పుడు రెవెన్యూ, పోలీసు శాఖలకే పరిమితమైన అవినీతి తిమింగళాలు ప్రస్తుతం అన్ని విభాగాల్లో శాఖోపశాఖలుగా విస్తరించారు. ప్రతి పనికి ఎంతో కొంత ముట్టజెప్పందే సర్కారు కార్యాలయాల్లో పని జరగడం లేదు. ప్రధానంగా పంచాయతీరాజ్, విద్యుత్, రిజిస్ట్రేషన్, వ్యవసాయ, పురపాలిక, రవాణా, ఆబ్కారీ, నీటిపారుదల శాఖల్లో ఎక్కువగా అవినీతి జరుగుతోందని వినిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా గతేడాది మే నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొంత మంది అధికారులు అనిశా వలకు చిక్కడం కూడా గమనార్హం. ఇటువంటి అవినీతి అధికారుల పైన ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన విద్యార్థి సంఘాలు



ఆదోని జూన్ 14 (నిజం చెబుతాం) పట్టణంలో ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో చదువును వ్యాపారంగా మారుస్తూ అనేక రకాలుగా అక్రమాలకు పాల్పడుతూ అవినీతికి మారుపేరుగా ఉన్నటువంటి నారాయణ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని.విద్యార్థి సంఘాలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డి.ఎస్.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూపాఠ్యపుస్తకాల పేరుతో ఫీజుల పేరుతో టెక్నో ఈ టెక్నో కోర్సుల పేరుతో ఇంఫాం పేరుతో అనేక రకాలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మానసిక ఒత్తిడికి గురి చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు విద్యార్థి పాఠశాల ముందు నుండి రోడ్ సర్కిల్ వరకు ధర్నా నిర్వహించి మేనేజ్మెంట్ తో మాట్లాడగా విద్యాధికారులకు తెలిసే చేస్తున్నామని స్థానిక ఉన్నటువంటి మేనేజ్మెంట్ చెప్పడం జరిగింది. స్థానికంగా ఉన్న విద్యాధికారులకు సమాచారం ఇవ్వగా తక్షణమే ఆ యొక్క పాఠశాలపై నోటీసులు పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది లేనియెడల అధికారుల ఆఫీసుల ముందు పెద్ద ఎత్తున ధర్నాతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిడిఎస్ఓ డిఎస్ఎఫ్ బృందంగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు వీరేష్ , కార్యకర్తలురాజు మహేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అరుణాచలం కు ప్రత్యేక బస్సులు.. డిపో మేనేజర్ సత్యనారాయణ



ధర్మవరం జూలై 14 (నిజం చెపుతాం) స్థానిక పట్టణము నుండి ఈనెల 22వ తేదీ పౌర్ణమి సందర్భంగా అరుణాచలం కు ప్రత్యేక ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఉదయం 6 గంటలకు సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరిగిందని, రాను పోను చార్జీలు 1400 రూపాయలు మాత్రమే ఉంటుందని తెలిపారు. దర్శనానికి వెళ్ళవలసిన భక్తాదులు ఆన్లైన్లో గాని బస్టాండ్ రిజర్వేషన్ కౌంటర్లో గాని సీట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ ఆదాయ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. "భగవంతుని సేవలో భక్తులు-భక్తుల సేవలో ఏపీఎస్ఆర్టీసీ" ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 6303151302 గాని 9959225859 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## జోరందుకున్న వ్యవసాయం

**- రెండు రోజులుగా కురిసిన వర్షాలకు**
**- పత్తి విత్తనాలతో రైతులు ఉరుకుల పరుగులు**




బోనకల్, జూన్ 14(నిజం చెపుతా%శీ%): నెల రోజుల నుంచి వర్షాలు లేక రైతాంగానికి. గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి జిల్లావ్యాప్తంగా రైతాంగం అంతా పత్తి విత్తనాలు వేసి కురిసిన వర్షంతో ఆనందంలో పొంగిపోయారు. పత్తి విత్తనాలు వేసిన తర్వాత ఆనాటి నుండి ఈనాటి వరకు వర్షాలు లేకపోవడంతో రైతులలో ఉన్న ఆనందం నేటికీ అష్ట కష్టాలలో ఉన్నారు. ఒక్కసారిగా గురువారం కురిసిన అకాల వర్షానికి రైతాంగం ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. పొడి నేలలో విత్తనాలు వేసిన తర్వాత ప్రతిరోజు వర్షం కోసం ఎదురుచూస్తూ రైతులు చూసిచూసి నిరాశా చెందినారు. ఒక్కసారిగా అల్ప పీడన ద్రోణి వలన రైతాంగానికి మేలు చేకూరిందని చెప్పొచ్చు. ఇంతకుముందు పత్తి విత్తనాలు వేసిన తర్వాత పదిహేను రోజులపాటు వర్షాలు కురవకపోవడంతో వేసిన పత్తి విత్తనాల కోసం ప్రతిరోజు . ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న రైతులు గురువారం ఒక్కసారిగా వచ్చిన అకాల వర్షంతో మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తంచేశారు . జిల్లాలో గురువారం అధిక వర్షపాతం నమోదు కావటం విశేషం. జిల్లాలో రైతాంగం లోటును అధిగమించే అధిక వర్షపాతం నమోదైంది. దీనితో జిల్లా రైతాంగం గురువారం కురిసిన అకాల వర్షానికి ఆనందోత్సవంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు సాగునీటి కష్టాలతో పాటు, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కూడా తొలగనున్నట్లు తెలుస్తుంది..? మొన్నటివరకు సాగుకు సరిపోయేందుకు సరిపడా వర్షాలు లేక వేసిన పత్తి విత్తనాలు సరిగా మొలవక రైతాంగం దివాలా తీశారు. కానీ ప్రస్తుతం అల్పపీడన ప్రభావంతో గురువారం జిల్లావ్యాప్తంగా అధిక వర్షపాతం నమోదయింది. నియోజకవర్గ వ్యాప్తంగా వర్షాలు కురిసాయి. దీంతో జిల్లావ్యాప్తంగా రైతులు గురువారం కురిసిన వర్షానికి కళకళలాడారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాలు అధికంగా ఉండి పంటలు అధికంగా పండి తెలంగాణ రైతాంగం అంతా సుఖ సంతోషాలతో ఉండాలని రైతాంగం కోరుకుంటున్నారు.

## నువ్వు చదివింది క్రిస్టియన్ స్కూల్... నీకు కుల సర్టిఫికెట్ ఇవ్వం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 14 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో ని కొందరు నిరుపేద ఎస్సీ విద్యార్థులు, మణుగూరు గ్రేస్ మిషన్ క్రిస్టియన్ స్కూల్లో చదివారని, వారికి పినపాక తహసిల్దార్ కార్యాలయం కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి అన్నారు. బీసీలు ,ఓసిలు ఇతర కులాల్లోని విద్యార్థులు విద్యాబోధనలో నాణ్యత ఉంటుందని చాలామంది క్రిస్టియన్ స్కూల్లో చదువుతున్నారన్నారు. కక్ష కట్టుకొని ఒక ఎస్సీ కులం మీద మాత్రమే ఈ విధంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. తనకు నచ్చిన పాఠశాలలో చదివే హక్కు మనకు భారత రాజ్యాంగం కల్పించిందని, క్రిస్టియన్ స్కూల్లో చదివినంత మాత్రాన అందరూ క్రిస్టియన్ కాదని, కాలేజీలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా తక్షణమే వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లి, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ఫిర్యాదు చేస్తామన్నారు.

## మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎమ్మెల్యే పాయం



జిల్లా ప్రతినిధి: జూన్ 14 (నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మున్సిపాలిటీ అధికారులతో మణుగూరు మున్సిపాలిటీలోని వివిధ రకాల అభివృద్ధి పనుల గురించి సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మున్సిపాలిటీలో నివసించే గ్రామస్తులకు కొత్తగా నివసించే కుటుంబాలకు ఇంటి పన్ను లేనివారికి ఇంటి పన్ను ఇప్పించాలని. పెండింగ్ లో ఉన్న డ్రైనేజీలను పూర్తి చేయాలనీ..గ్రామాలకు త్రాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని..సి.సి. రోడ్లు ప్రతి గ్రామానికి ఏర్పాటు చేయాలనీ.మున్సిపాలిటీలోని ప్రతి గ్రామానికి పాదయాత్ర చేసి ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా సగేలా చర్యలు తీసుకుంటాను అని తెలిపారు ఆయా సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తీసుకోని వెంటనే పనులను పూర్తి చేయాలనీ ప్రజల సమస్యలను చర్చించి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో పర్యటించిన మంత్రుల బృందం

**- పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**





భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రాజెక్టుల ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రుల బృందం తెలిపారు భద్రాద్రి జిల్లాలోని అశ్వాపురం మండలంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పర్యటించి సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించారు. ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌజ్- 1 వద్దకు చేరుకొని పంప్ హౌజ్ పనులను పరిశీలించి పవర్ సప్లైను ప్రారంభించారు. ఆతర్వాత పంపు హౌజ్ -3 వద్దకు చేరుకొని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ఆమోదిత ఉత్తర రక్తదాత అవార్డు అందుకున్న బానోత్ ఆర్మీ రవి

**- 52 సార్లు రక్తదానం చేసినందుకు అవార్డుకు ఎంపిక**
**- రాజ్ భవన్ సంస్కృతి ఆడి టోరియం లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందజేత**
**- భవిష్యత్తులో ఎక్కువ మందికి రక్తదానం చేయడమే నా లక్ష్యం బానోత్ ఆర్మీ రవి**



( నిజం చెపుతాం )జూన్ 14 పాలేరు,,ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నగరంలోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియం లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేసిన ఉత్తమ రక్తదాత గవర్నర్ అవార్డుకు ఆర్మీ రవి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు 52 సార్లు రక్తదానం చేసిన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్ధ వాగు తండా కు చెందిన బానోత్ ఆర్మీ రవి ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఉత్తమ రక్తదాతగా ఎంపిక చేశారు ఈ ఎంపికలో భాగంగా శుక్రవారం రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డుతో పాటు షి ల్డ్ ను అందజేశారు జూన్ 14న ఆర్మీ రవి పుట్టినరోజు కావడంతో అడి టోరియాం లో కేకు కట్ చేసి గవర్నర్ ముఖ్య కార్యాలయంలో అజయ్ మిశ్రా శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా జీవితకాలం నిరుపేదలకు అండగా ఉంటానని ఆయన కోరారు సుద్ధ వాగు తండా గ్రామ పంచాయతీ చిన్నలు పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి సంతోషంగా మన గిరిజన బిడ్డకు అవార్డు రావడం సంతోషకరమైన వార్త ఇది అని సంబరాలు చేసుకున్నారు

## ఈ బురద నీరుని మేము తాగలేము మహాప్రభు

**- పైపు లీకేజ్ ను మరమ్మతు చెసి మంచినీటినీ అందించాలి.**
**- ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**
**- సి పి ఐ యం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ చర్ల.**



భద్రాచలం జూన్ 14 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ సందర్శించడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామంలో గత కొంతకాలంగా వాటర్ పైపులు మొత్తం లీకేజ్ అయ్యి వాటర్ పైపులలోకి పూర్తిగా డ్రైనేజీ బురద మొత్తం ఆ పైపులలోకి చేరడం జరుగుతుందని స్థానిక ప్రజలు తెలిపారు అన్నారు. ఈ సమస్యని అధికారుల దృష్టి కీ ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని బాధితులు గోడు వెళ్లబుచ్చారన్నారు. ఇటీవల కాలంలో చర్ల మండల వ్యాప్తంగా కొత్తపల్లి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో మలేరియా డెంగ్యూ జరాల బారినా పడి వేలకు వేల రూపాయలు అప్పులపాలు అయ్యారని ఆయన మండిపడ్డారు. దీనికి కారణం కచ్చితంగా అధికారుల నిర్లక్ష్యవైఖరే అని మాస్ లైన్ పార్టీ భావిస్తున్నది అని అన్నారు. ఇలాంటి దూరవాసన డ్రైనేజీ బురద తో వచ్చే నీళ్లను మీరైతే తగుతారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే మాస్ లైన్ పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించి వారి ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల బాధితుల ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, గ్రామస్తులు సత్యవతి, సౌజన్య, గోపమ్మ, హైమావతి, రాంబాబు, రవీంద్ర, పవన్, తదితరులు ఉన్నారు.

## ప్రపంచ 20వ రక్తదాన శిబిరం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు



భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రపంచ 20వ రక్తదాన శిబిరం హైదరాబాద్ లోని సంస్కృతి రాజ్ భవన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మధన్ మోహన్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఎక్కువ రక్తం దాన శిబిరాలు చేసిన సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థకు రెండు అవార్డు వచ్చింది. ఎక్కువ రక్తదాన శిబిరాలు పెట్టినందుకు గాను ఎక్కువ మందిని మోటివేట్ చేసి హైయెస్ట్ మోటివేషన్ అవార్డు ఎక్కువ యూనిట్స్ భద్రాచలం రెడ్డి క్లాస్ సొసైటీకి ఇప్పించినందుకు గాను రెండు అవార్డులు తెలంగాణ రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మదన్ మోహన్ చేతుల మీదుగా చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడికి ఫ్రెండ్ మెమొరంటం లో అప్రిషియేట్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కు అవార్డుకు కారణమై తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ రక్తదాతలందరి కీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని జిల్లాల యొక్క డైరెక్టర్లు చైర్మన్లు ఎమ్మెల్యేలు హెల్త్ డైరెక్టర్లు తెలంగాణ రెడ్ క్రాస్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా సీజ్

**- గుట్కా వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతామని సంధ్యారాణి**



మధిర జూన్ 14 (నిజం చెపుతా%శీ% మధిర పట్టణంలో ఒక వ్యాపారి అక్రమంగా గోడౌన్ లో నిల్వ ఉంచిన నిషేధిత గుట్కా లను పట్టణ ఎస్సై ఎన్ సంధ్యారాణి స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కిరాణా షాపుల తనిఖీలలో భాగంగా కనకదుర్గ కిరాణా షాప్ యజమాని వేముల తిరుపతిరావు గోడౌన్ లో నిల్వ ఉంచిన రెండు లక్షల 50 వేల రూపాయలు విలువచేసే నిషేధిత గుట్కాల ను పట్టణ ఎస్ఐ , సిబ్బంది కలిసి స్వాధీనం చేసుకొని పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు.నిషేధిత గుట్కాలను నిల్వ చేయడం, అమ్మడం చట్ట వ్యతిరేకం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్కా వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతామని సంధ్యారాణి హెచ్చరించారు. ఆమె వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాల మన ఊరు మన బాడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



జిల్లా ప్రతినిధి: జూన్ 14 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితిసింగర పంచాయితీ బాపూజీ నగర్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అమ్మ ఆదర్శ పాఠశాల "బడి బాట" సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయంముఖ్య అతిధిగా పాల్గొన్నారు,పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించినారు,ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు అక్షరాలు దిద్దించి పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,దుస్తులను పంపిణీ చేసినారు అనంతరం ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం

**- ముఖ్య అతిథి గా సమావేశానికి హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




ఖమ్మం బ్యూరో జూన్ 14(నిజం చెపుతాం) శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ సంధర్భంగా వ్యవసాయం,విద్య రంగాలపై అజెండా నిర్వహించి సుధీర్ఘ చర్చ నిర్వహించడం జరిగింది,అధికారులకు వ్యవసాయ పనులు,విద్య రంగం స్కూల్స్ ప్రారంభం సమయం కాబట్టి రైతులకు,విద్యార్థులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా అదికారులు అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సి ఈ ఓ వినోద్, డి వై సి ఈ ఓ నాగలక్ష్మి, స్థానిక సంస్థల కలెక్టర్ సత్య ప్రసాద్, జెడ్ పి టి సి లు, ఎం పి పిలు,జిల్లా స్థాయి వివిధ హొదాల్లో ఉన్న వివిధ శాఖలు అదికారులు హాజరైనారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలి

**- సిపిఎంభద్రాచలం పట్టణ కమిటీ డిమాండ్**



భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ప్రతి పాఠశాల ముందు ఫీజుల బోర్డులు ఏర్పాటు చేయాలి.జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలిప్రైవేటు పాఠశాలల్లో యూనిఫామ్, స్టేషనరీ బుక్స్ అమ్మకాలు నిలిపివేయాలి ప్రైవేటు పాఠశాలలలో క్వాలిఫైడ్ బిఈడి, టిటిసి, టెట్ ఉత్తీర్ణ చెందిన వారిని మాత్రమే బోధకులుగా నియమించాలిప్రతి ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాగ్రత్తలు పాటించాలి.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఫిట్నెస్ లు గల బస్సులను ఉపయోగించాలిఅన్ని ప్రైవేటు పాఠశాలల యందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలిప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో పనిచేస్తున్న బోధకులకు కనీస వేతనం రూ 26000/- వేతనం ఇవ్వాలిప్రభుత్వం నుండి ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలివిద్యా హక్కుల చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాల యందు 25% విద్యార్థులకు (ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ లకు)ఉచిత విద్య అందించాలి.

## మందు పాతర పేలి గాయాలై హాస్పటల్లో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించిన శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రైవేట్ హాస్పిటల్ నందు మందు పాత్ర పేలి గాయాలైన మహిళ దర్ర. సునీత ను పరామర్శించిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ చికిత్స చేసిన డాక్టర్ ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి ఎలాగ ఉందో తెలుసుకొని, మహిళ కు ధైర్యం చెప్పి, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందే విధంగా ప్రయత్నం చేస్తునాని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేట్ శివారులో గుడుంబా తయారు సిద్ధంగా ఉన్న 900 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసిన రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు



రామగుండం జూన్ 14 (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా:రామగుండం కమీషనరేట్, పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బేగంపేట్ గ్రామం కంచరచెరువు ప్రాంతం లో గుడుంబా తయారు చేస్తున్నారు, అనే పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ సిబ్బంది తనిఖీ చేయగా అక్కడ సుమారు 900 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం గుర్తించడం జరిగింది. 900 లీటర్లు గుడుంబా తయారీకి సిద్ధం గా ఉన్న బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది.

## స్టేడియంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం జూన్ 14, (నిజం చెపుతా%శీ%) పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,శుక్రవారం ఉదయం స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఎమ్మెల్యే నిధుల నుండి (సి డీ ఫ్) దాదాపుగా 15 లక్షల రూపాయలతో... ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,గత ఎన్నికల వేళ స్టేడియంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఇక్కడి వాకర్స్, సీనియర్ సిటిజన్, యువ క్రీడాకారులు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, వారికిచ్చిన హామీ మేరకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి (ఎం ఎల్ ఏ, ఫండ్స్) దాదాపుగా 15 లక్షల రూపాయలతో.. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడం నా నైజమని,ప్రజలందరి మద్దతుతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా మార్చేందుకు కృషి చేస్తూ, ఆరు (6) గ్యారంటీలను అమలుచేస్తూ ప్రజాపాలనను కొనసాగిస్తామని,ఈ ఓపెన్ జిమ్ ను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.అనంతరం స్టేడియం వాకర్స్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్టేడియంలోని వాకర్స్ , సీనియర్ సిటిజన్ మరియు యువక్రీడాకారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉడకబెట్టిన గుడ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,నగర మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రముఖ న్యాయవాదులు, కార్పోరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, మరియు అధిక సంఖ్యలో వాకర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## చేగువేరా ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 14(నిజం న్యూస్ ) ప్రపంచ విప్లవకారుడు చేగువేరాను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎం సి పి ఐ (యు)జిల్లా కమిటీ సభ్యులు ,కొత్తకొండ రాజమౌళి ఏ ఐ ఎఫ్ డీ ఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ , ఏ ఐ ఎఫ్ డీ ఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా శుక్రవారం రోజున నర్సంపేట పట్టణంలో చేగువేరా 96 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది .ప్రపంచ దేశాలలో శాంతి , సౌభ్రాతృత్వం కోసం చేగువేరా తన జీవితాన్ని త్యాగం చేశారని ఆయన త్యాగాలను కొనియాడారు . చేగువేరాను ఈ దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ,ఈ దేశంలో సమసమాజ స్థాపన కోసం ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు . రచయితగా ,ఒక డాక్టర్ గా ,రాజకీయవేత్తగా ప్రపంచ దేశ ప్రజలకు సేవలు చేశారన్నారు .ఆయన అడుగుజాడల్లో పయనిచ్చినప్పుడే చేగువేరకు నిజమైన నివాళి అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కమిటీ సభ్యులు రాకేష్ ,అజయ్ , అజిత్ తదితరులు పాల్గొన్నారు .

## బండారి లక్ష్మణ్ కు నివాళులర్పించిన బీజేపీ నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 14(నిజం న్యూస్ ) దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామ మిత్రుడు బండారి లక్ష్మణ్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట దుగ్గొండి మండల అధ్యక్షుడు నేదురు రాజేందర్ గారు, మాజీ మండల అధ్యక్షులు ఏరుకొండ కర్ణకర్ , వెంకటాపురం గ్రామ బూత్ అధ్యక్షులు బొమ్మగాని రమేష్ , గొర్రె కృష్ణ , బత్తుల నాగరాజు , పెండ్యాల తిరుపతి మరియు తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ రాజ్ భవన్ లో జరిగిన సదస్సులో ప్రముఖుల చేతుల మీదుగ అవార్డు అందుకున్న స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు సాయి ప్రకాష్

**- ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రవాణా శాఖ మంత్రి. పొన్నం ప్రభాకర్.**
**- తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్. ఐఏఎస్ అజయ్ మిశ్రా మరియు హెల్త్ డైరెక్టర్స్ పలువురు ఎంఎల్ఏ లు తదితరులు పాల్గొన్నారు.**






వెంకటాపురం నుగూరు జూన్14 (నిజం న్యూస్) ప్రజలలో ప్రచారం పెరుగుదనో, నలుగురు మెచ్చుకుంటారనో, పలువురు సన్మానం చేస్తారనో, అవార్డులు వస్తాయనో,ఎవరు సేవలు చేయరు. పనే దైవం అని ముందుకు వెళ్లిపోతారు, అందరిలో మమేకమై ఉంటూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ, నలుగురు కోసం సహాయం చేస్తూ అలాంటి వాళ్ళకే అవార్డులు వరిస్తాయి. సేవలు గుర్తించి ఎంతో మందికి రక్తాన్ని సేకరించి వారధిలా ఉంటున్నాడు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు చిడెం. సాయి ప్రకాష్.ప్రపంచ 20వ రక్తదాన శిబిరం సందర్భంగా హైదరాబాద్ లోని సంస్కృతి రాజ్ భవన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మధన్ మోహన్ గారి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఎక్కువ రక్తం దాన శిబిరాలు చేసిన సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థకు రెండు అవార్డు రావడం జరిగింది.ఎక్కువ రక్తదాన శిబిరాలు పెట్టినందుకు గాను ఎక్కువమందిని మోటివేట్ చేసి హైయెస్ట్ మోటివేషన్ అవార్డు ఎక్కువ యూనిట్స్ భద్రాచలం రెడ్డి క్లాస్ సొసైటీకి ఇప్పించినందుకు గాను రెండు అవార్డులు తెలంగాణ రవాణా శాఖ శ్రీపురం ప్రభాకర్ గారు తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మదన్ మోహన్ గారు చేతుల మీదుగా చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడికి ఫ్రెండ్ మెమొరంటంలో అప్రిషియేట్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కు అవార్డుకు కారణమై తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ రక్తదాతలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణలోని తోఅన్ని జిల్లాల యొక్క డైరెక్టర్లు చైర్మన్లు ఎమ్మెల్యేలు హెల్త్ డైరెక్టర్లు తెలంగాణ రెడ్ క్రాస్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## లారీ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పార్థివదేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యేమురళి నాయక్





గూడూరు ప్రతినిధి జూన్ 14 (నిజం చెబుతాం)గూడూరు మండల కేంద్రంలో జామాయిల్ లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా,కర్రలు పడి రోడ్డుపక్కన నిలబడి ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవేందర్ గారు మరియు గూడూరు సీఐ గన్ మెన్ పాపారావు మృతి చెందగా వారికి నివాళు లర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మరియు డిసిసి అధ్యక్షులు జేన్నా రెడ్డి భరత్ చంద్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కుటుంబాలకు పెద్దది ఎక్కువగా ఉన్నటువంటి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే చింతించారు.ఈ యొక్క కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు జిల్లా సీనియర్ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

గూడూరు మండలం తెల్లవారుజామున లారీ ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల పార్థివదేహాలకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గూడూరు మండల కేంద్రంలో జామాయిల్ లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా,కర్రలు పడి రోడ్డుపక్కన నిలబడి ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవేందర్ మరియు గూడూరు సీఐ గన్ మెన్ పాపారావు గారు మృతి చెందగా వారికి నివాళు లర్పించినమహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు కుటుంబాలకు పెద్దదిక్కుగా ఉన్నటువంటి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కార్యక్రమం లో వారి వెంట గూడూరు మండల నాయకులు నూకల సురేందర్ ,ఆరే వీరన్న , కటార్సింగ్ ,జలగం సంపత్,వల్లెపు శ్రీను, రావు,బోడ ఎల్లయ్య, దామెర స్టాలిన్, వల్లెపు నాగరాజు, మాదాల కుమార్,తాడితారా ముఖ్యనాయకులు పాలుగొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వయోజన బి. సి. జి.వాక్సిన్ అవగాహన





డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 14 నిజం న్యూస్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వయోజన బి. సి. జి.వాక్సిన్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మురళీధర్ డీప్యూటీ డీఎం హెచ్ ఓ రావడం జరిగింది. డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ ఆగష్టు మాసం లో 18 సంవత్సరాలు పై బడిన వారికి క్షయ వ్యాధిని అంతం చేయడం కొరకు 3 నెలల పాటు వాక్సిన్ వేసే కార్యక్రమం ఉంటుందని ఈ టీకా కొరకు ప్రతి ఆశ, ఆరోగ్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చెయ్యాలని కోరారు. ఈ వయోజన బి. సి. జి. వాక్సిన్ తీసుకువడానికి అర్హత ప్రమాణాలు ముఖ్యం గా 60 ఏళ్లు పై బడిన వృద్ధులు, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువగా ఉన్నవారు, స్వీయ -నివేదిత షుగర్ వ్యాది గ్రస్తులు, స్వీయ - నివేదిత ప్రస్తుతం మరియు గతంలో పోగతాగుట, జనవరి 2021 నుండి క్రియాశీల టిబి వ్యాధిగ్రస్తులతో సన్నిహిత సంబంధం, గత 5 సంవత్సరాలలో టీబీ వ్యాధి సోకిన చరిత్ర కల వారికి ఈ టీకా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డీప్యూటీ డెమో ప్రసాద్, డీప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనకర్ రెడ్డి, కమ్యూనిటీ మెడికల్ ఆఫీసర్ శాంత కుమారి, సూపెర్వైసోర్ సుదర్శన్, వెంకటేశ్వర్లు,శోభరాణి, పల్లె దవాఖాన డాక్టర్స్, ఏఎన్ఎంలు , ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- వినియోగదారులు సహకరించాలి**
**- కురవి మండల విద్యుత్ ఎఇ శారద**



కురవి,నిజం చెపుతాం, జూన్ 14 : కురవి మండలంలోని అయ్యగారిపల్లి విద్యుత్? సబ్? స్టేషన్? లో ( మెంటనెన్స్? ) మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) ఉదయం 7:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు అంతరాయం కలుగుతుందని, అందుకు వినియోగదారులు సహకరించాలని కురవి మండల విద్యుత్ ఎఇ శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యగారిపల్లి, మోదుగులాగూడెం, నల్లెల్ల, తిరుమలాపురం, కురవితో పాటు చుట్టూ ఉన్న తండాలకు కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్? వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

## లారీ బోల్తా ఇద్దరు మృతి





గూడూరు ప్రతినిధి జూన్ 14 (నిజం చెబుతాం)గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తెల్లవారుజామున బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న వెదురు బొంగుల లారీ ఒక్కసారి గా అదుపుతప్పి బీభత్సం సృష్టించి ప్రయాణికుల మీద పడగా అక్కడికక్కడే పాపారావు %జ×% గన్ మెన్.. దేవందర్ అనే . ప్రభుత్వ ఉపాధ్యాయుడు చనిపోయారు బోల్తా పడ్డ లారీని లేపడానికి స్థానిక పోలీసులు మరియు బాటసారులు నానా అవస్థలు పడ్డారు వీరు ఇద్దరు కూడా కొద్దిసేపట్లో విధుల్లోకి హాజరయ్యే లోపే ఒక్కసారిగా మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గూడూరు మొత్తం ఒక్కసారిగా శోకసముద్రం అలుముకున్నాయి.. మృతదేహాలను వెలికి తీసిన అనంతరం గూడూరు మార్చురి కీ తరలించారు లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం తోనే ప్రమాదనికి కారణం అయి ఉండొచ్చు అని స్థానికులు చర్చించు కుంటున్నారు

## పుట్టినరోజున విద్యార్థులకు నోట్ బుక్స్ లు పెన్నులు పంపిణీ

**- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.**
**- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్.**





కురవి,నిజం చెపుతాం,జూన్,14:మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని పెద్ద తండా,బంచరాయితండ,బంగారి గూడెం,చౌల్ల తండ గ్రామాలలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ తన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెనులను పంపిణీ చేసి గొప్ప మనసు చాటుకున్నారు. పేద కుటుంబమైన విద్యార్థి సంఘాల్లో చురుకుగా పాత్ర పోషిస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అంచలంచలుగా ఎదిగి విద్యార్థుల కోసం నిత్యం రాజులేని ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతూ పోరాటాలే కాకుండా సహాయపడటంలో ముందుకు సాగుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా పిడీఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ మాట్లాడుతూ..... ప్రభుత్వ పాఠశాలలో విద్యానబ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు భవిష్యత్తులో కూడా నా వంతు సహాయం చేస్తానని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి తల్లితండ్రుల పేర్లు,ఉపాధ్యాయుల పేర్లు స్కూల్ పేరు నిలబెట్టి మంచి స్థాయికి ఎదగాలని కోరారు.ఈ యొక్క ప్రోత్సాహం అనేది పిల్లల మనసుకి నాటుకొని పోతే వాళ్లు కూడా ఉన్నత స్థాయికి ఎదగడానికి త్రోహదపడతాయి అని అన్నారు.ప్రభుత్వ బడులల్లో చదువుకునే పిల్లలకు ఇలాంటి గైడెన్స్ ఇవ్వడం మూలాన వాళ్లు కూడా ఉన్నత స్థాయికి చేరుతారన్నారు.నిరుపేద విద్యార్థులకు గత ఐదు సంవత్సరాల నుండి పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్బుక్స్ పెన్నులు సహకారం అందిస్తూనే ఉన్నారు.ఇంతే కాకుండా రాబోయే కాలంలో కూడా ఈ యొక్క పేద విద్యార్థులకు నా సహాయ సహకారాలు తుది శ్వాస వరకు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ్ నాయక్,పెద్ద తండా ప్రధానోపాధ్యాయులు సుధాకర్,బంచరాయితండ ప్రధానోపాధ్యాయులు లత,బంగారి గూడెం ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవి, చౌల్ల తండ ప్రధానోపాధ్యాయులు కేవై లత, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్బంగా రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ చేత సన్మానం అందుకున్న డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 14(నిజం న్యూస్ ) నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ ఉన్నత పాఠశాలలో కీ.శే శ్రీమతి శకుంతల నాయర్ (అరుణ మేడం) పాఠశాల స్థాపకురాలు జ్ఞాపకార్థంగా గత 10 సంవత్సరాలుగా పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ రక్తదాన శిభిరాలు నిర్వహిస్తు కొన్ని వందల మందికి రక్తదాతగా నిలుస్తున్నాడు. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ రోజు తెలంగాణ రాష్ట్ర రాజ్ భవనలో జరిగిన అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారికి రాష్ట్ర గవర్నర్ శ్రీ సి.పి. రాధకృష్ణన్గారితో సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పోన్నం ప్రభాకర్ గారు మరియు శ్రీ దామోదర రాజ నరసింహ గార్లు పాల్గొన్నారు.సన్మానం ఆనంతరం పాఠశాలకు చేరుకున్న శ్రీ చింతల నరేందర్ గారికి పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది సన్మాన సభ నిర్వహించారు. ఇందులో పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ మాట్లా డతూ 10 సంవత్సరల నుండి నిర్వహిస్తున్న రక్తదాన శిభిరంలో పాల్గొన్న/పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున దాన్యవదాలు అని వారు తెలిపారు.

## దాతల సహకారంతో 1145 రోజులుగా నిత్యా అన్నదానం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,జూన్14(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1145 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయంవద్ద పేదలకు అన్నార్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కూతురు. చిన్నారి ఆద్యశ్రీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నాగుల మౌనిక సాయి నారాయణ దంపతులు అలాగే పెళ్లిరోజు సందర్భంగా ముక్క నాగరాణి రవీందర్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పొలాస రాజేందర్ పసూల శ్రీనివాస్, ఈశ్వరగారి అభిలాష్ శర్మ, హోమ్ గార్డ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగా రెడ్డి. నారాయణ ఖేడ్ ప్రతి నిధి జూన్ 14(నిజం చెపుతాం )కంగ్టి మండలంలోని రాజారాం తండాలో గల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిచిన బడి బాట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డికార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమన్నీ ప్రారంభించారు , అనంతరం శాసన సభ్యులు పాఠశాల సిబ్బంది తో పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు . అందరం కలిసి ప్రభుత్వ పాఠశాలల్ని విజవంతం చేద్దామని , దానికోసం ఎలాంటి సహకారం కావాలన్న చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు..శాసన సభ్యులు అధికారులతో కలిసి పిల్లకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫార్మ్ లని అందించడం జరిగింది అనంతరం సరదాగా పిల్లలతో కింద కూర్చుని ముచ్చటించి వారికి కొన్ని ప్రశ్నలు అడిగారు కొంత మంది పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు ఎం డి ఓ సత్తయ్య , ఎం ఈ ఓ శంకర్ ,ఎం ఆర్ ఓ విద్యాసాగర్ ,డి ఎల్ పి ఓ సంజీవ్ రావ్ , ఐకేపీ ధనరాజ్ , ప్రధానోపాధ్యాలు సంగీత, సర్పంచ్ పల్లవి పరుశురాం , మాజీ ఎంపీపీ నాగన్న , ,చిరు నాయక్ , విట్ఠల్ , గివింద్ , గంగారాం , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా

**- ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 14,( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామ 15%ష్ఠ% ఫైనాన్స్ కమిషన్, మండల్ పరిషత్ నిధులు దాదాపు పది లక్షల రూపాయలతో గ్రామంలోని బీసీ కాలనీలో పైప్ లైన్,వెంకటేశ్వర స్వామి ఆలయం దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,గ్యార బాలయ్య ఇంటి నుండి మంకం కిషన్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, గ్రామపంచాయతీ దగ్గర సోలార్ విద్యుత్ లైట్లు కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు,ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ సభ్యులు కందుల సరళ ముదిరాజ్, గట్టగల రవి తో కలిసి పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బిలే సురేష్, చుక్కల రామచందర్, సహకార బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, ఏఈ వెంకట్ రెడ్డి,నాయకులు శ్రీశైలం, కుమార స్వామి, నరేందర్ రెడ్డి, యుగేందర్, మురళి, వెంకటేష్, చందు, మల్లేష్ ముదిరాజ్, నాగరాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు

## మన రక్తదానం. మరొకరికి ప్రాణదానం

**- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తుంగతుర్తి రవి రక్తదానం,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 14,( నిజం న్యూస్)ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు,వీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,ఆర్ వి ఫౌండేషన్ సభ్యులు శివశంకర్,శ్రీనివాస్ తదితరులు అమీర్పేటలోని డెక్కన్ బ్లడ్ సెంటర్లో రక్తదానం చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మన రక్తదానం మరొకరికి ప్రాణదానమని, అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న, అని తుంగతుర్తి రవి అన్నారు.నిత్యం ప్రమాదాల బారిన పడి రక్తం దొరకక వేలాది మంది మరణిస్తున్నారని, నేటి యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిస్తూ ప్రజలలో రక్తదానం పట్ల మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తుంగతుర్తి రవి అన్నారు.

## నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి

**- ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు - శబ్బుద్దీన్**



కల్వకుర్తి కడ్తాల్ జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నీట్ పరీక్ష పేపర్ లీకై విద్యార్థులకు అన్యాయం జరిగిన నేపథ్యంలో కడ్తాల్ మండల కేంద్రంలోని ఎన్.ఎస్.యు.ఐ మండల శబ్బుద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పై బైఠాయించి దర్నా, రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు శబ్బుద్దీన్ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులందరు రాత్రిం బవళ్ళు నిద్రలు తిండి మాని ఈ య్నొక్క పరీక్ష రాశారన్నారు. ఈ యొక్క నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన సందర్భంగా చాల వరకు పెద మధ్యతరగతి విద్యార్థులందరికీ తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన ప్రతి సారి తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. మెడికల్ పరీక్షల కోర్సులకు సంబంధించిన నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం,నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కలిసి లక్షల విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల కోసం,నిరుద్యోగుల కోసం ఎన్.ఎస్.యు.ఐ యొక్క పూర్తి మద్దతు ఉంటుందని ఎల్లప్పుడూ వారి సమస్యలపై పోరాడుతోనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా నాయకులు క్యామ రాజేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, సాలార్ పూర్ ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, నాయకులు బోసురవి, ఇమ్రాన్ బాబా, దర్శన్, మహేందర్, చరణ్, విజయ్, సందీప్, మనోహర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కటుకం గణేష్ కు అవార్డు ప్రదానోత్సవం



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 14(నిజం చెపుతాం): జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంతోపాటు ఎనలేని సేవలు చేసిన రక్తదాతలకు అవార్డు సర్టిఫికెట్ ప్రదానోత్సవం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కటుకం గణేష్ ను ఘనంగా అభినందిస్తూ అవార్డు సర్టిఫికేట్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో రక్తదాతలతోపాటు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తూ ప్రజలకు అత్యవసర సమయాల్లో ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, దానితోపాటు ఈ యొక్క దాతలు మరికొంతమంది యువతని రక్తదానంపై అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసేలా ఎంతగానో కృషి చేస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేమని వారు అభినందించారు. అలాగే రక్తదానం మహాదానం అంటూ అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మని ఇస్తాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా అవార్డు సర్టిఫికెట్లు పొందిన రక్తదాతలు జగిత్యాల జిల్లాలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదాతాలను ప్రోత్సహిస్తూ వారిని గుర్తించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మాకు తగిన గౌరవం ఇచ్చినందుకు జగిత్యాల జిల్లా రక్తదాతలు అందరి తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజకుమార్, కతురోజ్ శ్రీనివాస్, మంచాల కృష్ణ, కొమురవెల్లి వేణుగోపాల్, వెంకటేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సమిరుద్దీన్, టీవీ సూర్యం, ఏవిఎల్ఎన్ చారి, డాక్టర్ ప్రవీణ్, రామకృష్ణ, నరేష్, డాక్టర్ త్రిశ్నా తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రులను సన్మానించిన నాగు రావు నామాజీ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం) దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు గా గురువారం బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి,బండి సంజయ్ లను గురువారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామా జీ సన్మానించి అభినందనలు తెలిపారు. బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలోని శాస్త్రి భవన్ లో పదవి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రత్యేక అభినందనలుతెలిపి శుభాకాంక్షలు తెలిపారు.దేశ ప్రజలకు సేవ చేయాలని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేయాలని కోరారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి వచ్చి కేంద్ర మంత్రివర్యులుగా ప్రమాణం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ జాజాపూర్ విద్యార్థి అరిగి రిత్విక ఎంపిక



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14(నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ డిసెంబర్ 2023 ఎనిమిదో తరగతి విద్యార్థి అరిగి రిత్విక ఎంపికైనది. విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు ఉపాధ్యాయ బృందము శాలువాతో సన్మానించడం జరిగింది నారాయణపేట జిల్లా నుండి 46 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భారతి మాట్లాడుతూ పాఠశాల నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని మరియు ఎంపికైనటువంటి విద్యార్థికి ప్రతి సంవత్సరము 12 వేల రూపాయలు విద్యార్థి యొక్క అకౌంట్లో రావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా బృందము బిజీ కనకప్ప హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ శోభారాణి మధుసూదన్ రావు నిర్మల శిరీష అందరూ ఉపాధ్యాయులు విద్యార్థికి శాలువతో సన్మానించి అభినందించడం జరిగింది

## ఐ.ఐ.టీ లో పెరుగుతున్న అమ్మాయిల ప్రవేశాలు



కల్వకుర్తి జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-ఇంజినీరింగ్లో అందులోనూ ప్రతిష్ఠాత్మక ఐ.ఐ.టీ లో అమ్మాయిల ప్రవేశాలు పెరుగుతుండటం శుభపరిణామం. 2017 లో 995 మంది అమ్మాయిలు ఐఐటీల్లో చేరగా, 2023 నాటికి ఆ సంఖ్య 3,411కు చేరింది. అయితే అబ్బాయిలతో పోలిస్తే, అమ్మాయిల సంఖ్య ఇప్పటికీ చాలా తక్కువగా ఉంది. దీనికి కారణం వారికి ప్రతిభ లేకపోవడం కాదు, సమాన అవకాశాలు దక్కకపోవడం. కుటుంబం నుంచే వారికి వివక్ష ఎదురవుతోంది. తల్లిదండ్రులు ఫీజులు కట్టి ఆడపిల్లలకు జేఈఈ శిక్షణ ఇప్పించడానికి సిద్ధపడటం లేదు. తల్లిదండ్రుల నుంచి ప్రోత్సాహం లేకపోవడం వల్ల జే.ఈ.ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అమ్మాయిలు చాలా మంది ఐ.ఐ.టీ ల్లో చేరడం లేదు.

## ఆకస్మికంగా రైస్ మిల్లుల్లో ధాన్యం పరిశీలన - కల్వకుర్తి తాసిల్దార్ ఇబ్రహీం



కల్వకుర్తి జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరిధిలోని రైస్ మిల్లుల ను తహశీల్దార్ ఎం.డి.ఇబ్రహీం ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల లో కష్టం మిల్లింగ్ రైస్ (సీ. ఎం. ఆర్) ధాన్యం ఎంత అలాట్ అయింది, అందులో ఎంత బియ్యం ప్రభుత్వానికి అప్పగించారు అని అడిగి తెలుకున్నారు. మిగతా బ్యాలెన్స్ బియ్యం కూడా వెంటనే అప్పగించాలని ఆదేశించారు. వారు ఈ సందర్భంగా నిబంధనల ప్రకారం మిల్లులను నడపాలని, నిబంధలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీల వలన మిల్లర్లు ప్రభుత్వానికి పంప వలసిన బియ్యం లోడ్లు పంపిస్తున్నారు. ఇదే విధముగా అందరూ మిల్లర్లు వారి వారి టార్గెట్ ప్రకారం రోజు పంపాలని ఆదేశించారు. అలా పంపని మిల్లర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇబ్రహీం తో పాటు అధికారులు ఉన్నారు.

## ఫీజు దోపిడీని అడ్డుకోవాలి విద్యను వ్యాపారంగా చేసుకుంటున్న ప్రైవేటు పాఠశాల పైన చర్యలు తీసుకోవాలి

**- బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్.**



కల్వకుర్తి జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు విద్యాసంవత్సరం ప్రారంభం అవగానే విద్యను వ్యాపారంగా మలుచుకొని అధిక ఫీజులకు వసూలు చేస్తూ బరితెగించినటువంటి ప్రైవేటు పాఠశాలల పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి .కల్వకుర్తి పట్టణం, ఆమనగల్లు, కడ్థల్, మాడుగుల, చారకొండ, మాడుగుల, వెల్దండ, తలకొండ పల్లి మండలాల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లోని బస్సుల సామర్థ్యాల పరీక్షలు చేయంచుకోకుండ నడిపే బస్సుల పైన చర్యలు తీసుకునేలా చూడాలని, అదేవిధంగా పాఠశాలలోనే ఉపాధ్యాయులను వ్యాపారులుగా మార్చి పుస్తకాలను, కాపీలను ఇతర పాఠశాల సామాగ్రిని అమ్ముకుంటున్న ప్రైవేటు పాఠశాలల పైన వెంటనే చర్యలు తీసుకోవాలనీ పాఠశాలలకు ఇలాంటి గుర్తింపు లేకుండా నడుస్తునటువంటి కొన్ని చిన్న చిన్న విద్యాసంస్థల పైన వెంటనే రెయిడ్స్ చేసి చర్యలు తీసుకోవాలనీ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ చేయాలని ఉద్దేశంతో మాటల్లో ఉన్న ఆంతర్యం ఏంది అని గణేష్ అడిగారు .కేసీఆర్ బిఆర్ఎస్ పరిపాలనలో 1000 కి పైగా గురుకుల పాఠశాలలను నెలకొల్పి అత్యాధునిక విద్యను అందించడంలో కేసీఆర్ ప్రభుత్వం సఫలీకృతమైందని మరి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గురుకుల పాఠశాల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని రేవంత్ రెడ్డి మాటలను పునరాలోచించాలని దారమోని గణేష్ అన్నారు.అదేవిధంగా కల్వకుర్తిలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు పాఠశాలలోనే పుస్తకాలను,పాఠశాల ఇతర సామాగ్రి వస్తువులని అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని ఇది వెంటనే పాఠశాల యాజమాన్యం మరియు పాఠశాల బృందం మానుకోకపోతే పాఠశాల ముందు ధర్నాకు చేస్తామని దారమోని గణేష్ హెచ్చరించారు.

## కళలకు పుట్టినిల్లు బాలకేంద్రాలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం) చిన్నారులకు భారతీయ సాంప్రదాయ కళలల్లో ఓనమాలతో పాటు మేళకువలు నేర్పి, కనుమరుగవుతున్న భారతీయ సాంప్రదాయకళలకు నిరంతరం జీవం పోస్తున్నది బాల కేంద్రలని బాలకేంద్రంనాపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. బాలకేంద్రంలో 41రోజుల పాటు గాత్రం నృత్యం తబలా చిత్రాలేఖనం సితార్ కళాంశాలపై నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరంలో రామకృష్ణ కళ్యాణి స్వచ్ఛందంగా ముందు కొచ్చి చిన్నారులకు తబలా వాయిద్యంలో ఉచితంగా శిక్షణనిచ్చి 41రోజుల పాటు కళాసేవలు అందించినందున అదేవిదంగా అవధూత మఠం కమిటీకి ఉపాధ్యక్షు నిగా ఎంపి కైనందున గురువారం బాలకేంద్రంలో ఆయనను సిబ్బంది తో పాటు చిన్నారులు తమ గురువును పూల మాల శాలువ జ్ఞాపికతో సత్కరించారు. ఇకార్యక్రమంలో అక్కల లక్ష్మన్, వసంత్ కుమార్, సంగ నర్సిములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాలలో ఎంపికైన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేత



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం) జిల్లా కేంద్రంలో గురువారం 2024-25 విద్య సంవత్సరానికి గాను 10వ తరగతిలో పరీక్షలలో 9.8 జిపిఏ మార్కులు సాధించిన 9 మంది బిసి నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు గురువారం బీసీ సంక్షేమ శాఖకార్యాలయంలో అధికారి కృష్ణమాచారి ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజ్ లలో ఉచితంగా చదువుటకు ఎంపీక అయిన విద్యార్థులకు ఎంపిక ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులతో మాట్లాడుతూ ఉచితంగా చదువుటకు ప్రభుత్వము ఎంపిక చేసినారు కావున కాలేజ్ వారికి ఎటువంటి ఫీసు ఇవ్వరాదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచిగా చదువుకొని తల్లి తండ్రులకు, కాలేజ్ కి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు, తల్లి తండ్రులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలివారి గూడెం పాఠశాలలో స్వంత ఖర్చులతో నోట్ పుస్తకాల పంపిణీ




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ జూన్ 14 నిజం న్యూస్ మండల కేంద్రంలోని గాలి వారి గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి తమ సొంత ఖర్చులతో విద్యార్థులందరికీ సుమారు 5000 విలువైన నోట్ పుస్తకాలు,పలకలు,బలపాలు, పెన్నులు,పెన్సిల్లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళీధర్ వెంకన్న,ఫైజుద్దీన్,బాలు, లింగాల మహేష్ గౌడ్ అంగన్వాడి టీచర్లు రాములమ్మ,అచ్చమ్మ,అనిత గ్రామస్తులు వెంకన్న,సునీత లాలయ్య పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవకు కులమతాలు అడ్డు రావని మానవత్వం చాటున మడిపెల్లి మల్లేష్

**- నిరుపేద కుటుంబం నూతన ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**





రామగుండం జూన్ 14, (నిజం చెపుతా%శీ%)తెలుగు దినపత్రిక ప్రతినిధి రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ ముబారక్ నగర్ కు చెందిన చాంద్ బి అనే 70 సంవత్సరాల వృద్ధురాలు చిన్న పూరి గుడిసె మీద ప్లాస్టిక్ కవర్లు కప్పుకొని నివసిస్తున్న విషయాన్ని గోదావరిఖనికి చెందిన ఉప్పల్ల శ్రీధర్ ద్వారా చంద్ బీ అమ్మ యొక్క పరిస్థితిని తెలుసుకున్న సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ వెంటనే చంద్ బీ ఉంటున్నా ముబారక్ నగర్ వెళ్లి చాంద్ బీ అమ్మ గుడిసె పరిస్థితిని చూసి మడిపెల్లి మల్లేష్ 10 రోజుల్లో నూతన ఇల్లు నిర్మాణం చేసి ఇస్తానని అమ్మ కు మాట ఇచ్చి అనుకుంట్లుగా.. చంద్ బి అమ్మ కు మల్లేష్ యొక్క ఆత్మీయుల మరియు శ్రీ సీత రామ సేవా సమితి సభ్యుల అందరి సహకారంతో నూతన ఇల్లు నిర్మాణం పూర్తి చేసి స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదగా శుక్రవారం రోజున గృహప్రవేశం చేయించి చంద్ బీ అమ్మకు నూతన ఇల్లను అప్పగించారు. అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలం నుండి నేటి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేద ప్రజలకు తోడుగా ఉంటున్నానని గతంలో కూడా పీకే రామయ్యా కాలనీలో కొడుకు కోడలు చనిపోయి ఎవరు లేక ఉండటానికి కూడా ఇల్లు లేక 13 సంవత్సరాల మనువరాలు తో చిన్న పందిరి కింద తలదాచుకుంటున్నా చంద్రమ్మ అనే అమ్మ కూడా, నాఆత్మీయుల సహకారంతో,మరియు శ్రీ సీతా రామ సేవా సమితి సభ్యుల సహకారంతో నూతన ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందని చంద్ బీ అమ్మ ఇల్లు తో రెండోవ ఇల్లు నిర్మాణం చేశామని మల్లేష్ తెలిపారు. నేను చేస్తున్న ప్రతి కార్యక్రమానికి నా వెన్నంటే ఉంటు నాకు సహాయ సహకారాలు అందిస్తున్న నా ఆత్మీయుల అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచితంగా ప్రవేశాలు పొందండి



గార్ల, జూన్ 14, నిజం న్యూస్:- గార్ల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో అడ్మిషన్లు ఉచితంగా పొందవచ్చు నని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సి ఈ సి, హెచ్ ఈ సి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియంలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పొందేందుకు కళాశాలలో అడ్మిషన్లను పొందాలని విద్యార్థులను తల్లిదండ్రులను ప్రిన్సిపల్ గోవిందరావు కోరారు. గడిచిన విద్యా సంవత్సరంలో సైన్స్ విద్యార్థులు ఇంజనీరింగ్ అగ్రికల్చర్ విభాగాలలో సీట్లు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి యత్నిస్తున్నార ని వెల్లడించారు. సైన్స్ విద్యార్థులకు ఐఐటి, జేఈఈ, ఎన్ ఈ ఈ టి, ఎంసెట్ స్థాయిలో తర్ఫీదు పొందిన సిబ్బంది చేత విద్యాబోధన ఉంటుందన్నారు. కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, రూపాయి ఫీజు లేకుండా ఉచిత ప్రవేశం. సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం, విశాలమైన క్రీడామాదానం, చక్కని తరగతి గదులు, ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాలు,తర్ఫీదు పొందిన అధ్యాపకుల చేత బోధన సామర్థ్యాలు అందించబడును అని అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో జేష్ఠ అష్టమి పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 14,( నిజం న్యూస్) ఉప్పల్ హెచ్ఎండిఏం లేఅవుట్ భగయత్ నందు స్వయంబుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయమునందు వేస్ట్ శుద్ధ అష్టమి సందర్భంగా దేవాలయంలో అభిషేకము అష్ట భైరవ ప్రత్యంగి హెూమము చేయడం జరిగింది, ఆలయ కమిటీ, అధిక సంఖ్యలో భక్తులు అభిషేకంలో హెూమంలో పాల్గొని దేవుని దీవెనలు అందుకున్నారు,

## రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలువండి



- తక్కళ్లపెల్లి రవీందర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 14(నిజం న్యూస్)రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు శుక్రవారం రోజున ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో తక్కళ్లపెల్లి రవీందర్ రావు తో పాటు మరో 20 మంది రక్తదానం చేసిన అనంతరం తక్కళ్లపెల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీటర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధాన పరిస్థితుల్లో తల సేమియా వంటి వ్యాధులతో పాటు అనేక ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారి కోసం 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న ప్రతి పౌరుడు రక్తదానం చేసి మరొకరి ప్రాణానికి దాత కావాలని తద్వారా ఒకరిని ఒకరు కాపాడుకున్న వాళ్ళం అవుతామని అన్నారు. ఈ సందర్భంగా 25 సార్లు రక్తదానం చేసిన ఎర్రబోయిన రాజశేఖర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ డాక్టర్ ఐ ప్రకాష్, వరంగల్ జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ పి గోపాల్, జిల్లా మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిషన్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ మనోజిలాల్, ఆర్థో డాక్టర్ వీరిన్, డాక్టర్ స్నేహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు జయ్యారపు అఖిల్ పట్టణ ఎన్ఎస్ఈ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, దండెం రతన్ కుమార్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 ( నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్,జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సైతం కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని సిసిఎల్ఏ కమీషనర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని, దీని కోసం జిల్లాలో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని, మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సీసీఎల్ఏ నుంచి జిల్లా కలెక్టర్లకు రిటర్న్ వచ్చిన దరఖాస్తులలో అధికంగా ఆర్.ఎస్.ఆర్ దరఖాస్తులు, సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లు జత చేయని దరఖాస్తులు ఉంటాయని అన్నారు. ఆర్ఎస్ఆర్ దరఖాస్తులలో తప్పుడు ఎంట్రీ జరిగిందా ధ్రువీకరించి, తప్పుడు ఎంట్రీని తొలగించి , ఆర్ఎస్ఆర్ సవరణకు రిపోర్టుతో సహా దరఖాస్తులు పంపాలని కలెక్టర్లకు సీసీఎల్ ఏ కమీషనర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలో అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారుల,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని తెలిపారు. జిల్లాలో 2940 ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిలో కలెక్టరే ట్ లో 1023, ఆర్డీవో స్థాయిలో 316, తహసిల్దార్ల నుంచి 1601 ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా నారాయణపేట మక్తల్ మరికల్, మద్దూర్ మండలాలలో అధికం గా పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని మండలాల తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. నర్సింగరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై బలైన యువకుడు



రామగుండం జూన్ 14, (నిజం చెపుతా%శీ%) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలో..స్థానిక ఎనిమిదవ కాలనీకి చెందిన శివరాత్రి సమ్మయ్య, తండ్రి పేరు చిన్న కొమురయ్య, వయస్సు.42 సంవత్సరములు, కులం. వడ్డెర, అతడు సిరికె బస్టాండ్ వద్ద గల కాంప్లెక్స్ నందు పనిచేస్తూ జీవించేవాడు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. గత కొద్ది రోజులుగా తన పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ.. సమ్మయ్య మద్యానికి అలవాటు పడ్డాడు. అదే క్రమంలో తేదీ, .12-06-2024 రోజున, ఉదయం 11 గంటలకు బయటకు వెళ్లి విపరీతంగా మద్యం తాగి ఇంటికి వచ్చినాడు. అదే రోజున రాత్రి ఇంట్లో అందరూ పడుకున్న సమయంలో సులబ్ కాంప్లెక్స్ లో వాడే యాసిడ్ తాగగా... వెంటనే అతని కుటుంబ సభ్యులు అతన్ని 108 ద్వారా గోదావరిఖని ఆస్పత్రికి తీసుకువెళ్లగా, అక్కడనుండి అతని మెరుగైన చికిత్స గురించి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా... నిన్న అనగా, 13-06-2024 రోజున రాత్రి 8 గంటల సమయంలో చికిత్స పొందుతూ... మరణించినాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు గోదావరిఖని టూ టౌన్ ఎస్సై ఫరీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

**- నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం**

**- చెన్నూరు పట్టణ, ఇన్స్పెక్టర్ రవీందర్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (నిజం చెపుతాం) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబడిపల్లి మరియు పొక్కూర్ గ్రామం లో ఈరోజు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జైపూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు మరియు 60 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరిగింది. 42 లీటర్ల గుడుంబా స్వాధీనం, గుడుంబా తయారు కి సిద్ధంగా ఉన్న 2100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడం జరిగింది మరియు 8 మంది పై ఎక్సైజ్ కేసు నమోదు చేయనైనది ఈ సందర్భంగా చెన్నూరు పట్టణ, సీఐ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే ఎవరైనా నిషేధిత గంజాయి కానీ నకిలీ విత్తనాలు అమ్మినా కలిగి ఉన్నా చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. ఈ కార్యక్రమంలో భీమారం ఎస్ఐ రాములు, చెన్నూరు ఎస్ఐ వేంకటేశ్వర రావు, సిబ్బంది ఎక్సైజ్ సిఐ, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి దార్శనికతకు సలామ్

**- గతేడాది కల్వకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ నైపుణ్య గణన చేసి నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళ నిరచించిన సుంకిరెడ్డి .**

**- ఆనాడు సుంకిరెడ్డి చేపట్టిన విధానం ఈనాడు ఆంధ్రా ప్రభుత్వానికి ఆదర్శం.**

**- కల్వకుర్తి యువత కోసం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందు చూపు.**






కల్వకుర్తి జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విదేశాల్లో ఉంటూ ఉన్నత విద్యను అభ్యసించి తాను పుట్టిన ఊరికి ఏదో చేయాలని యువతకు ఉపాధి కల్పన కోసం ఐక్యత ఫౌండేషన్ ని స్థాపించి గత సంవత్సరంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఐక్యత ఫౌండేషన్ టీంతో జాబ్ మేళా నిర్వహించి విద్యార్థుల నైపుణ్య వివరాలు సేకరించి జాబ్ మేళా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని స్కిల్ సెన్సెస్ కార్యక్రమాన్ని చేపట్టింది. మన కల్వకుర్తి యువత కోసం గత సంవత్సరమే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి యువత భవిష్యత్తు కోసం ఆలోచనలు ఎంత గొప్పగా ఉన్నాయో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఈ రోజుల్లో నాయకులు వారి సొంత లాభం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తుంటే కల్వకుర్తి నియోజకవర్గం యువత కోసం సుంకిరెడ్డి ప్రతి ఇంటిలో ఒక ఉద్యోగం ఇప్పించడంలో బాధ్యత తీసుకోకున్నట్లు ప్రయత్నం చేస్తున్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి

**- ఎన్.ఎస్.యు.ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎండీ.ఫరీద్.**




కల్వకుర్తి అమనగల్ జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనకు విదితమే,ఈ సందర్భంగా నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల దృశ్య ఆ పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని ఆమనగల్ ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ ,విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం, ఎన్.టి.ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ) కారణం అని ,విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు జాజిమొగ్గల మహేష్ , అబ్దుల్ , రాహుల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ నాయక్,అలీం, నాసర్ , మహేష్ , తదితరులు పాల్గొన్నారు

## అక్రమ మైనింగ్ పనులను నిలిపివేయాలి ఆర్.డి.ఓ కి వినతి

**- ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రైతుల పొలాల్లో తవ్వకాలు.**

**- ఆర్.డి .ఓ కి వినతిపత్రం ఇచ్చినిన చీపునుంతల గ్రామస్తుల.**



కల్వకుర్తి తలకొండపల్లి మండలం జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆర్. డి. ఓ కి వినతి పత్రం అందజేశారు.,ఆర్.టి.ఐ 2005 చట్టం ప్రకారంఆ మైనింగ్ కి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు.ఇన్ని రోజులు అధికారులే మైనింగ్ యజమాన్యం పట్ల సానుకూలంగా ఉండి రైతులను ఎన్నో కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడి వారిని పంట ఏసుకోకుండావారి పొలాలలో మైనింగ్రాళ్లను డంపింగ్ చేయడం జరిగిందని చెప్పిన పట్టించుకోలేదు వాపోయారు.తద్వారా చుట్టుపక్కల వ్యవసాయ భూములలోని బోరు బావులు కుంగిపోవడంతో పాటు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఎన్నిసార్లు చెప్పిన వారి ఆవేదన పట్టించుకోవడంలేదని వాపోయారు.శుక్రవారం కందుకూరు ఆర్.డి.ఓ సూరజ్ కుమార్ కి వివరిస్తూ. మైనింగ్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వారు అక్రమంగా మైనింగ్ తవ్వకాలు చేస్తున్నారా అని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చీపునుంతల గ్రామ రైతులు గ్రామంలో సర్వే నెంబర్ 22 లో 42 ఎకరాల భూమి ఉన్నదని అందులో 32 ఎకరాలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన పొలాలలోనేఅక్రమంగా తవ్విన వారిపై చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరమేష్,బాయ్ అమ్మ, నిర్మలమ్మ, బాలమ్మ,వీరప్ప,యాదయ్య, ఆశన్న ఎల్లమ్మ పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు.రవి ని కలిసిన వైస్ ఎంపీపీ అనంత రెడ్డి



కల్వకుర్తి అమనగల్ మండలం జూన్ 14 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం )నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు.రవి ఎంపీ గా గెలిచిన సందర్భంగా శుక్రవారం అమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి,వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి,గ్రంధాల మాజీ డైరెక్టర్ జంగయ్య మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అమనగల్లు మండలనికి ఎంపీ నిధుల నుంచి అధికంగా కేటాయించాలని కోరారు.ఎంపీ మల్లు.రవి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

# ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం



**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

ఖమ్మం బ్యూరో జూన్ 14(నిజం చెపుతాం న్యూస్) జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. లిశుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.లిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. లిమూడో రైల్వే లైన్ కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వే లకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, లిచింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం లివద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వే లకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లిసీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1,717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1,569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ. 7.30 కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. లిమున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జేవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధి కి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ 20వ రక్తదాన శిబిరం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు



భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రపంచ 20వ రక్తదాన శిబిరం హైదరాబాద్ లోని సంస్కృతి రాజ్ భవన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మధన్ మోహన్ ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారికి ఎక్కువ రక్తం దాన శిబిరాలు చేసిన సందర్భంగా చేయూత స్వచ్ఛంద సేవా సంస్థకు రెండు అవార్డు వచ్చింది. ఎక్కువ రక్తదాన శిబిరాలు పెట్టినందుకు గాను ఎక్కువ మందిని మోటివేట్ చేసి హైయెస్ట్ మోటివేషన్ అవార్డు ఎక్కువ యూనిట్స్ భద్రాచలం రెడ్డి క్లాస్ సొసైటీకి ఇప్పించినందుకు గాను రెండు అవార్డులు తెలంగాణ రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ తెలంగాణ స్టేట్ రెడ్ క్రాస్ చైర్మన్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, రెడ్ క్రాస్ సెక్రెటరీ మదన్ మోహన్ చేతుల మీదుగా చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడికి ఫ్రెండ్ మెమొరంటం లో అప్రిషియేట్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ కు అవార్డుకు కారణమై తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ రక్తదాతలందరి కీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని జిల్లాల యొక్క డైరెక్టర్లు చైర్మన్లు ఎమ్మెల్యేలు హెల్త్ డైరెక్టర్లు తెలంగాణ రెడ్ క్రాస్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## కార్మికులకు కనీసవేత నం 26,వేలుఇవ్వండి

**- జిల్లాకార్యదర్శి యాకుబ్ షావలి**
**- టేకులపల్లి ఇప్టు ఏరియా నాల్గవ మహాసభ**



టేకులపల్లి జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భారత కార్మిక సంఘాల సమైఖ్యఇప్టు, టేకులపల్లి ఏరియా 4వ, మహాసభ టేకులపల్లి లో, వాంకుడోత్ నరేష్ అధ్యక్షతన జరిగింది,మహాసభ ముందు జెండా ఆవిష్కరణను ఐఎఫ్ టీ యూ జిల్లా నాయకులు కామ్రేడ్ జరుపుల సుందర్ ఆవిష్కరించారు.అనంతరం జరిగిన మహాసభలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి, ఎస్.కె యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో కోట్ల రూపాయలు లాభాలు వస్తున్నాయని ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటలేదన్నారు, కేఓ సి, 2003 బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు బొగ్గు టిప్పర్ల ద్వారా, నవభారత్, కేటిపిఎస్, బిపిఎల్, ఇల్లందు, డంపింగ్ చేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు గానీ పిఎఫ్ గాని అమలు చేయడం లేదన్నారు.సీఎంపిఎఫ్ కోల్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ లకు కన్వీనియన్స్ డ్రైవర్లకు అమలు చేస్తామని సర్కులర్ జారీ చేసి నేటి వరకు బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు అమలు చేయలేదు. కన్వీనెంట్స్ డ్రైవర్లకు మాత్రం అమలు చేస్తుందన్నారు బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు కూడా కనీస వేతనాలు పిఎఫ్ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి,గ్రామపంచాయతీ, భగీరథ తదితర రంగాల కార్మికులలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న ఏనుటి నాగయ్య.

## గుండాల ఇప్టు ఏరియా అధ్యక్షులుగా గడ్డంరమేష్-కార్యదర్శిగా శాంతయ్య

**- 23 మందితో గుండాల ఏరియా కమిటీ ఎన్నిక**





నిజం చెపుతాం గుండాల జూన్ 14 భారత కార్మిక సంఘాల సమైఖ్య- ఇప్టు 2వ, మహాసభలో 23, మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఇప్టు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు.ఏరియా అధ్యక్షులుగా గడ్డం రమేష్ ఉపాధ్యక్షులుగా, మొక్క నరి,ప్రధాన కార్యదర్శిగా కొమరం శాంతయ్య సహాయ కార్యదర్శిగా,కల్తి ఆదినారాయణ,కోశాధికారిగా ఎస్.కె పాషా,5 గురిని, ఆఫీస్ బేర ర్లుగా,18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారన్నారు. ఈ కమిటీ గుండాల ఏరియా పరిధిలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కృషి చేస్తుందన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, కార్మికులను కడుబానిసలుగా చేసే సమ్మె హక్కు లేకుండా 8 గంటల పని దినం లేకుండా, వాటి స్థానంలో,నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దాని విజ్ఞప్తిచేశారు.గత పది సంవత్సరాల కాలంలో, నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కార్మికులకు ఒక్క నయా పైసా కూడా జీతాలు పెంచలేదని దీని మూలాన కార్మికులు, కుటుంబాలను,పోషించుకోలేకపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేసి, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా కేటగిరి వారిగా జీతాలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభకు సహకరించిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**- ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**



భద్రాచలం జూన్ 14 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం 2024 25 విద్యా సంవత్సరం నకు గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల (బాలురు) డిగ్రీ కళాశాల మణుగూరు, మిట్టగూడెం యందు ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తులు స్వీకరి స్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 17 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల నుంచి ధృవీకరణ పత్రాలు నేరుగా కళాశాలలో సమర్పించాలని ఆయన అన్నారు. పైన తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు తదుపరి మెరిట్ జాబితా ఈనెల 25వ తేదీ నాడు ప్రకటించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని ఇతర వివరాల కొరకు 7901097698,7989243996 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## ఎన్ఎంఎంఎస్ కు విద్యార్థుల ఎంపిక



టేకులపల్లి జూన్ 14(నిజం చెబుతాం న్యూస్):మండల పరిధిలోని టేకులపల్లి జిహెచ్ఎస్ లో వ తరగతి చదువుతున్న ఎం తేజస్వి , ఎస్ మహేందర్ , వి గీతాంజలి, ఎస్ గురు చరణ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్స్ (ఎన్ఎంఎంఎస)కు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అనంత రం మండల విద్యాశాఖ అధికారి ఠాకూర్ రామ్ సింగ్ మాట్లాడారు. ఈ స్కాలర్షిప్ కు పాఠశాల నుండి 8 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో నలుగురు ఎంపిక కావడం ఒకే పాఠశాలకు చెందిన వారు కావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు నాలుగేళ్ల పాటు ప్రతి సంవత్స రం ప్రభుత్వం నుంచి రూ.12వేలు అందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం ఎం. రంగారావు, ఏం మోహన్ రావు ,పి. స్వరూప ,కె రాణి , వి. భారతి ,జి. చంద్ర సింగ్ ,ఎండి.మసూద్ అలి , ఎం రవీందర్ , బి.సురేష్,పి శేఖర్ , జి. సీతమ్మ , ఎం బాబురావు, కె వి.సత్యనారాయణ,సీ హెచ్ లెనిన్ బాబు ,సి హెచ్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ పవర్ లిఫ్టయింగ్ ఫెడరేషణ్ జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం సాధించిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగి కుమారి సురుగురు. రేణుక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 14,( నిజం న్యూస్ )సురుగురు. రేణుకను అభినందించిన రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి, ఐ. పీ.ఎస్.ట్రైనర్ ప్రదీప్ కుమార్ సహకారం ఎనలేనిది రేణుక,నేటి ఆధునిక రంగంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఓ యువతి నిరూపించింది. లక్ష్యసాధనకు కృషి చేస్తే అసాధ్యాలను సుసాధ్యం చేయవచ్చని ఈ యువతి మరోసారి కళ్లకు కట్టింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖా లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీ. సీ.ఎస్ మల్కాజగిరి పోలీస్ స్టేషను నందు మహిళా పోలీస్ కానిస్టేబల్ గా వీధులు నిర్వహిస్తున్న రేణుక ఈ నెల 07.06.2024 నుండి 10.06.2024 వరకు న్యూ డిల్లీ నందు జరిగిన జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో బంగారు పతకం గెలుచుకుంది..84 కిలోల కేటగిరీ లో 125 కిలోల డెడ్ లిఫ్ట్ బరువును ఎత్తి సినియర్ కేటగిరీ విభాగం లో మొదటి స్తానం కైవశం చేసుకోవటంతో పాటు బంగారు పతకం సాధించి తెలంగాణ రాష్ట్ర మరియు రాచకొండ పోలిస్ కమిషనరేట్ పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టింది..ఈ సందర్భంగా రాచకొండ పోలిస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి రేణుక ని అభినందించటం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరన్ని సాధించి తెలంగాణ రాష్ట్ర పోలిస్ డిపార్టుమెంటు తో పాటు రాచకొండ పోలిస్ కమిషనరేట్ కి మంచి పేరు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అరవింద్ బాబు గారు పాల్గొన్నారు.ట్రైనర్ ప్రదీప్ కుమార్ సహకారం ఎనలేనిది: రేణుక ప్రపంచ స్థాయిలో బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ప్రదీప్ కుమార్ గారి మార్గదర్శకత్వం మరియు శిక్షణ వల్లే జాతీయ స్థాయికి వెళ్లగలిగాను అని రేణుక అన్నారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రదీప్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





బోనకల్ జూన్. 14. (నిజం చెపుతాం ) బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో సాయిబాబా మందిరంలో ఉదయం 11:00 గంటలకు పూజ కార్యక్రమం కలదు.అనంతరం మండల కేంద్రంలో శాంతి నిలయంలో కేక్ కటింగ్,మానసిక వికలాంగ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.కావున మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, యువకులు కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా గాలి దుర్గారావులి లిబోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు. చేబోలు వెంకటేశ్వరరావు, పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల ప్రజల కోరారు

## ప్రపంచ రక్త దాన దినోత్సవం





**- స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన రక్తదాతలు..**

చర్ల జూన్ 14( నిజం న్యూస్) దాన దినోత్సవం సందర్భంగా తెల్ల ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం వైద్య శాఖ పోలీస్ శాఖ మదర్ తెరెసారీటబుల్ ట్రస్ట్ మీకోసం మేమున్నాం యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 60 మంది దానమిచ్చారు ఈ సందర్భంగా వైద్య అధికారి సాయి వర్ధన్ శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం బ్లడ్ బ్యాంక్ రక్తం నిలువలు లేక చాలా మంది గర్భిణీ స్త్రీలు తల సేమియా తో రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు దీనికోసం ప్రపంచ రచ్చ దానం దినోత్సవం సందర్భంగా 60 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ రక్తాన్ని దానం చేశారని అన్నారు అనంతరం రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో రక్తదాతలకు యాపిల్ అరటి పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మీ కోసం నేను ఉన్నాం సంస్థ చైర్మన్ నీలి ప్రకాష్ రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు..

## జడ్చెర్ల నియోజకవర్గం అనుమతులు లేని మైనింగ్ పై చర్యలు తప్పవు

**- జడ్చెర్ల నియోజకవర్గం అనుమతులు లేని మై- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**
**- 15 బ్లాక్ లు సీజ్ చేసిన రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగచైతన్య.**



ఊరుకొండ:జూన్14( నిజం చెప్పుదాం )నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలంలోని ఉమ్మడి ఊరుకొండ పేట గ్రామ శివారులో గల గుట్ట పక్కన అనుమతులు లేకుండా అక్రమంగా రైతు పొలములో మైనింగ్ నిర్వహిస్తున్నారు అని తెలిసి మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగచైతన్య మైనింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని గురువారం నాడు సందర్శించి పరిశీలించారు. అక్రమంగా తీసిన 15 బ్లాక్ లను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తే ఎంతటి వారినైనా కఠినంగా శిక్షిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.నింగ్ పై చర్యలు తప్పవు

## ఆరు సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసి, చంపిన నేరస్తున్ని అరెస్ట్

రామగుండం జూన్ 14, (నిజం చెపుతాం)రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, హత్య నేరం చేసిననేరస్తుని పూర్తి వివరములు:వినోద్ మజ్హి / రాజ్ కుమార్, 28 సంవత్సరాలు గుసర్, రూప్నారయనాపూర్, కర్నది. విశాలి జిల్లా, బీహార్ రాష్ట్రం.నేరవివరాలు: ఆరు సంవత్సరాల మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో కాట్నాపల్లి లో జరిగింది. నేరస్తుడు బీహార్ రాష్ట్ర వాస్తవ్యుడు. సుల్తానాబాద్ మండలం లోని కాట్నపల్లి గ్రామం లోని ఒక రైస్ మిల్ లో హమాలిగా పనిచేస్తున్నాడు. తన దగ్గరలో ఒక రూమ్ లో మృతురాలు/మైనర్ పాప ఉండేది. తేది 13.06 2024 రోజున రాత్రి కరెంట్ పోవడంతో నేరస్తుడు బయటకు వచ్చి చూసే సరికి, మృతురాలి కుటుంబం వారి రూమ్ బయట పడుకున్నారు. వెంటనే నేరస్తుడు ఇదే అదునుగా భావించి నేరస్తుడు చుట్టూ పరిసరాలను గమనించి మృతురాలు /మైనర్ పాప దగ్గరకు వెళ్లి అట్టి పాప నోరు మూసి అక్కడి నుండి రైస్ మిల్ వెనకకు ఎత్తుకెళ్ళి బలత్కారం చేస్తూ గొంతు నులుముతూ తనను అత్యాచారం చేసి చంపి అక్కడి నుండి పారిపోయాడు. స్థానికుల సమాచారంతో సుల్తానాబాద్ పోలీసులు రాత్రంతా గాలించి, నిందితుని పట్టుకున్నారు.